RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 238 గురువారం 27 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై

# సీఎం రేవంత్‌కు డౌట్




- ★ పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో
- ★ అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిండు
- ★ సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు
- ★ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు

# ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీని నిషేధించడానికి సిట్



- ఆన్‌లైన్ బెట్టింగ్ పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని నిర్ణయించిందన్న సీఎం
- నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరిక
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం
- రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు
- ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అంతర్జాతీయస్థాయి నేరంగా మారింది
- అసెంబ్లీ సమావేశంలో సీఎం ప్రసంగం

బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ తరుణంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.వారిని విచారించడంతోనే సమస్య పరిష్కారం కాదు : ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అంతర్జాతీయస్థాయి నేరంగా మారిందని, బెట్టింగ్ పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ పట్ల కఠినంగా ఉండాలని నిర్ణయించామని,ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీని నిరోధించడానికి, నిషేధించడానికి సిట్ వేయాలని నిర్ణయించామని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ నేరాలకు శిక్షలను కూడా సవరించుకోవాల్సి ఉందని వెల్లడించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందని, ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని తెలిపారు. ప్రచారం కల్పించినవారిని విచారించడంతోనే సమస్య పరిష్కారం కాదని, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటు చేసి - మిగతా 2 లో

## అప్రజాస్వామికంగా

# పార్లమెంట్ సమావేశాలు




- ★ మాట్లాడేందుకు అనుమతి కోరినా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం
- ★ ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించే అవకాశం ఇవ్వడం సంప్రదాయం
- ★ సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ఇది సరైన మార్గం కాదు

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే - 'బుల్డోజర్ యాక్షన్' తప్పదు




- ▶▶ దేశంలో బుల్డోజర్ న్యాయం సమర్థనీయమే
- ▶▶ నిందితులకు అర్థమయ్యే భాషలోనే సమాధానం
- ▶▶ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే, చట్టం పరిధిలోనే వారికి జవాబు
- ▶▶ బీజేపీ అధికారం చేపట్టిన 2017 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మతపరమైన అల్లర్లు జరగలేదు




# గీత దాటిన పోలీసులకు

## కోర్టు వ్యాఖ్యలు చెంపపెట్టు




- ▶▶ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా పోలీస్ యంత్రాంగం మీద న్యాయవ్యవస్థ వ్యాఖ్యలు
- ▶▶ వ్యవస్థీకృత నేరాల పేరుతో వేధింపులు
- ▶▶ రాష్ట్రంలో అడుగడుగునా అధికార దుర్వినియోగం
- ▶▶ మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సాకే శైలజానాథ్

# గీత దాటిన పోలీసులకు కోర్టు వ్యాఖ్యలు చెంపపెట్టు

రాష్ట్రంలో చట్టాలను గౌరవించకుండా కూటమి ప్రభుత్వం మెప్పుకోసమే పనిచేస్తున్న పోలీసులకు తాజాగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు చెంపపెట్టని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సాకే శైలజానాథ్ అన్నారు.తాడేపల్లి ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో పోలీస్ యంత్రాంగ అనుసరిస్తున్న విధానాలపై న్యాయస్థానాలు కన్నెర్ర చేసినా వారి తీరు మారడం లేదని మండిపడ్డారు. చంద్రబాబు చెప్పినట్లుగా పొలిటికల్ గవర్నెన్స్ కోసమే పనిచేస్తే పోలీసులే నష్టపోతారని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే.రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా పోలీస్ యంత్రాంగం మీద న్యాయవ్యవస్థ చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను తీవ్రమైన ఆలోచనలో పడేశాయి. ప్రజలను కాపాడాల్సిన పోలీస్ వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తోంది. స్వేచ్ఛాయుతమైన ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో కీలకమైన పోలీస్ యంత్రాంగం చంద్రబాబు జేబు సంస్థగా మారిపోవడం బాధాకరం. ఒకే కంటెంట్ ఉన్న కేసుల్లో ఇంప్లీడ్ కావొచ్చేమోకానీ, పలుచోట్ల ఎఫ్ఐఆర్‌లు కట్టాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు చెప్పిన సూచనలు పోలీస్ యత్రాంగం పట్టించుకోవడం లేదు.అరెస్ట్ చేయొద్దని చెప్పినా, పీటీ వారెంట్ పేరుతో అరెస్ట్ చేసిన సందర్భాలున్నాయి. ఒక ప్రణాళిక బద్ధంగా పైనుంచి వచ్చిన నాయకుల సూచనలను పోలీసులు పాటిస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. ఒకానొక సందర్భంలో డీజీపీని కూడా కోర్టుకు పిలవాల్సి ఉంటుందని మెజిస్ట్రేట్ వార్నింగ్ ఇచ్చే దాకా తెచ్చుకోవడం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటు. కోర్టు సీసీ టీవీ ఫుటేజీలు అడిగితే కోతులు కొరికేశాయని చెప్పుకునే పరిస్థితిని ఎందుకు తెచ్చుకోవాల్సి వచ్చిందో పోలీసులు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

## విద్యా రంగంపై కూడా కాంగ్రెస్ రాజకీయమా..?

విద్యారంగంపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం ఆ పార్టీ దివాలాకోరుతనాన్ని నిరూపించుకుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు.విద్యారంగంపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం ఆ పార్టీ దివాలాకోరుతనాన్ని నిరూపించుకుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు. విద్యారంగంపై కాంగ్రెస్ పార్టీకి చిన్న చూపు ఎందుకని నిలదీశారు. అత్యధికంగా పేద ప్రజల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగుపరచాల్సింది పోయి బీఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో విద్యా వికాసానికి కెసిఆర్ పునాది వేశారని, వందలాది గురుకులాలను, ప్రభుత్వ పాఠశాలలను కొత్తగా తెరిచి లక్షలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు.నాడు శాసన మండలిలో విద్యారంగంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా తాము గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం వారిని వల్లకాటికి పంపుతోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకుల విద్యార్థులు ఐఐటీలు, ఐఐఎంలు సహా ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సీట్లు సాధించారని గుర్తు చేశారు. ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీకి తాము వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిడ్డలను పంపితే కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో 84 మంది బిడ్డలను కాటికి పంపిందన్నారు. పేదతల్లి తన పిల్లలను చదివించుకునేందుకు ఎలా తపన పడుతుందో అలాంటి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని కేసీఆర్ గారు పరితపించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యపై ఖర్చు చేసే విషయంలో ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 200 గురుకులాలు ఉంటే తమ ప్రభుత్వం వాటిని వెయ్యికి పెంచిందన్నారు. ఇప్పుడు ఆ గురుకులాలు ఎలా దెబ్బతిన్నాయో అందరికీ తెలుసన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ రాజకీయ కమిషన్ లా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరును తప్పు బట్టే విధంగా విద్యా కమిషన్ ఎలా వ్యాఖ్యానిస్తుందని.. గత తొమ్మిదిన్నరేళ్లలో విద్యా వ్యవస్థ నాశనమైందని కమిషన్ ఎలా చెబుతోందని నిలదీశారు. తెలంగాణ బిడ్డల చదువుకు మంచి బాటలు వేయాలని కమిషన్ అనుకుంటే గత 60 సంవత్సరాల చరిత్రను ప్రస్తావించాలన్నారు. నిజాం హయాంలో తెలంగాణలో అక్షరాస్యత కేవలం నాలుగు శాతమేనని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో విద్యా వికాసానికి అప్పటి ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు. కేసీఆర్ గారు సీఎం అయ్యాకే విద్యావ్యవస్థను మెరుగు పరిచేందుకు బలమైన పునాదులు వేశారన్నారు. వ్యవస్థలో లోపాలుంటే విద్యా కమిషన్ ఎత్తి చూపాలి కానీ ఇలా పొలిటికల్ కమిషన్ లా వ్యాఖ్యలు చేయడం ఏమిటని నిలదీశారు. కమిషన్ ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ సిఫార్సులను ఎంతమాత్రం పరిగణలోకి తీసుకోలేదని బడ్జెట్ ప్రతిపాదనలతో తేలిపోయిందన్నారు. రాష్ట్రంలోని 632 మండలాల్లో రూ.31 వేల కోట్లతో పబ్లిక్, ఫౌండేషన్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫార్సు చేసిందని, మొదటి ఏడాదిలో వంద మండలాల్లో రూ.5 వేల కోట్లతో ఈ స్కూళ్లు నిర్మించాలని సిఫార్సు చేస్తే ప్రభుత్వం బడ్జెట్ లో రూ.వంద కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. దీంతోనే కమిషన్ సిఫార్సుల అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎంతో తేటతెల్లమవుతుందన్నారు. ప్రభుత్వానికి విద్యావ్యవస్థను మెరుగు పరచాలన్న చిత్తశుద్ధి లేనప్పుడు కమిషన్ ఎందుకు ఏర్పాటు చేసిందో చెప్పాలన్నారు. కేసీఆర్ గారి ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లను మూసేసిందని తప్పుడు ప్రచారం చేశారని.. కానీ 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 1,913 స్కూళ్లను మూసేశారని తెలిపారు.కేసీఆర్ గారి పాలనలో ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని ప్రచారం చేసే వారి కళ్లు తెరిపించేలా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా సమాధానం ఇచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పడేటప్పుడికి 29,268 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే, 2023-24 నాటికి వాటి సంఖ్య 30,022కు పెరిగిందని.. ప్రైవేటు పాఠశాలల సంఖ్య 15,069 నుంచి 12,126కు తగ్గిందని అలాంటప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎక్కడ మూసివేసిందో చెప్పాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడేలా ప్రభుత్వ స్కూళ్లను కేసీఆర్ గారు ప్రోత్సహించారని, అందుకే గవర్నమెంట్ స్కూళ్లలో ఎన్ రోల్మెంట్ పెరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫీజు చెల్లించే విధానాన్ని కేసీఆర్ గారు రద్దు చేయడంతోనే అదనపు అడ్మిషన్లు పెరిగాయని, ఉన్నత విద్య అడ్మిషన్లలోనూ దేశ సగటుతో పోల్చితే తెలంగాణను కేసీఆర్ గారు నంబర్ వన్ గా నిలబెట్టారని వివరించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ స్కూళ్లను దెబ్బతీసి కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా విద్యా కమిషన్ నివేదిక ఉందని ఆక్షేపించారు. ప్రైవేటు స్కూళ్లు, బడ్జెట్ స్కూళ్ల గొంతును నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నం చేయడం సరికాదని.. దీంతో లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడే ప్రమాదముందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బకాయి పెట్టిపోయిన రూ.3 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను పేద విద్యార్థుల చదువు కొనసాగించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిందన్నారు. అవి కాకుండా తొమ్మిదిన్నరేళ్లలో ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం రూ.24 వేల కోట్ల నిధులు ఖర్చు చేశామన్నారు. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ లను రెట్టింపు చేశామన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా విదేశాల్లో చదివే విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ లు అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకుండా బకాయి పెట్టిందన్నారు. రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే ఈ ప్రభుత్వానికి పేద పిల్లల బకాయిలు చెల్లించేందుకు ఎందుకు మనసు రావడం లేదని ప్రశ్నించారు. డిగ్రీ కాలేజీల్లో ఫీజులను నియంత్రించేందుకు కేసీఆర్ గారు దోస్త్ అనే వ్యవస్థను తీసుకువచ్చారని.. గ్రామీణ ప్రాంతాల్లోని డిగ్రీ కాలేజీలు దోస్త్ లో చేరితే హైదరాబాద్ లో ఉన్న బడా కాలేజీలు కోర్టుకు వెళ్లి ఫీజు పెంపునకు మినహాయింపులు తెచ్చుకున్నాయని గుర్తు చేశారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న1,050 టీచింగ్ పోస్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫై చేసిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలైనా వాటి భర్తీకి ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వలేదో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేసి నిధులివ్వలేమని చేతులెత్తేస్తే కేసీఆర్ మొత్తం ఖర్చు భరించి మోడల్ స్కూళ్లను కొనసాగించారని గుర్తు చేశారు.c

# భద్రాచలంలో విషాదం బిల్డింగ్ కూలి పలువురి మృతి

భద్రాచలంలో విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ కూలి ఆరుగురు మృతి చెందారు. ఆరంతస్తుల భవనం కూప్పకూలింది. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం. క్రేన్లు, పొక్లెయిన్లతో శిథిలాలను తొలగిస్తున్నారు. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ప్రమాదం జరిగినట్లు సమాచారం. ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి.. భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది.పట్టణంలోని రామాలయ పరిసర ప్రాంతంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఈ భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్లు ఫిర్యాదులు కూడా అందాయి. ఈ ఈ భవనాన్ని నాసిరకమైన పిల్లర్లతో నిర్మాణం చేపట్టారని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఐటీడీపీవో రాహుల్ ఈ భవనాన్ని కూల్చివేయమని పంచాయతీ శాఖకు ఆదేశాలు జారీ చేశారని సమాచారం. అయినప్పటికీ ప్రాజెక్టు అధికారి ఆదేశాలను నిర్లక్ష్యం చేయడంతోనే ఈ ప్రమాదం జరిగి పలువురు మరణానికి కారణమైందని పలువురు చెబుతున్నారు.

**బిల్డింగ్ కూలి పలువురి మృతి**

సామాజిక కార్యకర్తలపై ఇంటి యజమాని బెదిరింపులకు దిగారనే ఆరోపణలున్నాయి. పట్టణంలోని పలు భవన నిర్మాణాలు ఇలాగే నిబంధన విరుద్ధంగా జరుగుతున్నాయని ఎవరు ఫిర్యాదు చేసిన సంబంధించిన శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ప్రమాదానికి పూర్తిగా పంచాయతీ శాఖ బాధ్యత వహించాలని పలువురు అంటున్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీని నిషేధించడానికి సిట్



మొదటిపేజీ తరువాయి

వీటికి అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. 2017లో ప్రత్యేక చట్టం వచ్చినా, సరైన శిక్షలు లేవని తెలిపారు. అవసరమైతే చట్టాల్లో మార్పులు తెస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం కుప్పకూలిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు : శాంతిభద్రతలపై కూడా విమర్శలు చేస్తున్నారని, గత ప్రభుత్వంలో శాంతిభద్రతల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అందరికీ తెలుసని రేవంత్ రెడ్డి అన్నారు. దిశ ఘటన, న్యాయవాద దంపతుల హత్య ఘటనలు గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణలు అని విమర్శించారు. న్యాయవాద దంపతులను నడిబజార్‌లో నరికి చంపితే ఇప్పటికీ శిక్షలు పడలేదని, సింగరేణి కాలనీలో ఆరేళ్ల బాలిక హత్యాచార ఉదంతంలో ఆనాడు చర్యలు తీసుకోలేదని, మహిళలపై దాడుల్లో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ పబ్ కేసులో బీఆర్ఎస్ నాయకుడి కుమారుడే ఉన్నా పట్టించుకోలేదని, ఒక మంత్రి కుమారుడి ప్రమేయం ఉందని అప్పట్లో వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. శాంతిభద్రతలపై దుష్ప్రచారం ద్వారా పెట్టుబడులను అడ్డుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రం కుప్పకూలిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.రాష్ట్రం దివాలా తీస్తే బీఆర్ఎస్ నేతలు సంతోషపడతారా?, అధికార కాంక్షతో ఎలాంటి దుష్ప్రచారమైనా చేస్తారా?, ఈ 15 నెలల్లో శాంతిభద్రతలపై ఎక్కడైనా రాజీపడ్డామా? అని ప్రశ్నించారు. ధరల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని, 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని అన్నారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఎందుకు మాట్లాడుతారని నిలదీశారు.కేసీఆర్ నా దగ్గరికి వచ్చినా : గతంలో జానారెడ్డి విపక్షనేతగా ప్రభుత్వానికి సహకరించారని అన్నారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకు కొనసాగించరని ప్రశ్నించారు. ఎన్నికలు 2029లోనే వస్తాయని మీరు కోరుకున్నంత మాత్రాన ఇప్పుడే రావని, బీఆర్ఎస్ ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆ ఇద్దరి పోటీతో తమకు తలనొప్పి వస్తోందని, తాను పార్టీలకు అతీతంగా ప్రతి ఎమ్మెల్యేకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ తన దగ్గరికి వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తానని తెలిపారు. పద్మారావు వచ్చారని, కొన్ని నియోజకవర్గ పనులు అడిగారని, అక్కడికక్కడే ఇచ్చేశానని అన్నారు. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నానని తెలిపారు."ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అంతర్జాతీయస్థాయి నేరంగా మారింది. ఆన్‌లైన్ బెట్టింగ్ పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని నిర్ణయించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ పట్ల కఠినంగా ఉండాలని నిర్ణయించాం. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీని నిరోధించడానికి, నిషేధించడానికి సిట్ వేయాలని నిర్ణయించాం. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ నేరాలకు శిక్షలను కూడా సవరించుకోవాల్సి ఉంది. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించాం. ప్రచారం కల్పించినవారిని విచారించడంతోనే సమస్య పరిష్కారం కాదు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటు చేసి వీటికి అడ్డుకట్ట వేయాలని నిర్ణయించాం.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే- 'బుల్డోజర్ యాక్షన్' తప్పదు

మొదటిపేజీ తరువాయి

ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ అదిత్యనాథ్ 'బుల్డోజర్ న్యాయాన్ని' సమర్థించుకున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులకు, వారికి అర్థమయ్యేలా, వారి భాషలోనే సమాధానం ఇవ్వటం సరైనచర్య అని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ అధికారం చేపట్టిన 2017 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మతపరమైన అల్లర్లు జరగలేదని సీఎం యోగి తెలిపారు. భారత్‌లో ఇస్లాం ప్రమాదంలో లేదని, వారి ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే ప్రమాదంలో ఉన్నాయని విమర్శించారు. హిందువులు సురక్షితంగా ఉన్నప్పుడే భారతీయ ముస్లింలు సురక్షితమనే విషయం గుర్తించుకోవాలని సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై యూపీ సీఎం ఆందోళన వ్యక్తంచేశారు."న్యాయాన్ని నమ్మేవారికి న్యాయం జరుగుతుంది. కొందరు స్వయంగా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే, చాలా సార్లు చట్టం పరిధిలోనే వారికి జవాబు ఇవ్వటం జరుగుతుంది. ఏ విధంగా అర్థమవుతుందో ఆ భాషలోనే వారికి అర్థమయ్యేలా చేయాలి. సంబల్‌లో అన్ని చోట్ల తవ్వి ఆలయాలను గుర్తిస్తాం. ఎన్ని ఉంటే అన్ని వెతుకుతాం. అన్ని బయటికి తీస్తాం. దేవుడు ఇచ్చిన కళ్లతో సంబల్‌లో ఏం జరిగిందో చూడాలని ప్రపంచాన్ని కోరుతాం. దేశంలో ముస్లింలు ప్రమాదంలో లేరు. వారి ఓటు బ్యాంకు రాజకీయం ప్రమాదంలో ఉంది. ఏ రోజైతే భారతీయ ముస్లింలు తమ పూర్వీకులను అర్థం చేసుకుంటారో, ఆ రోజు నుంచి వారిని ఆడించేవారి ఆటలు సాగవు. తమ ఉనికిని కాపాడుకునేందుకు కొందరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారు. హిందువులు సురక్షితంగా ఉన్నప్పుడే భారతీయ ముస్లింలు సురక్షితమని గుర్తించుకోవాలి. గతంలో కశ్మీర్‌లో, ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో తెలుసుకదా! పాకిస్థాన్‌లో ఏమైయింది? 1947కు



ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్ భారత్‌లో భాగంగా ఉండేవి. ఇది చరిత్ర. భారత్‌లో ఇస్లాం ప్రమాదంలో ఉందని మాట్లాడుతున్నవారు ఇక్కడ హిందువులను కూడా వ్యతిరేకించారు. భారత్‌లోనే వారు హిందువులను వ్యతిరేకిస్తున్నారంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. వారి మానసిక స్థితి ఏమిటో అంచనా వేయవచ్చు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

# అప్రజాస్వామికంగా పార్లమెంట్ సమావేశాలు



మొదటిపేజీ తరువాయి

పార్లమెంటు సమావేశాలు అప్రజాస్వామికంగా నడుస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో మాట్లాడేందుకు తనకు కనీసం అవకాశం కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సభ గౌరవాన్ని కాపాడేందుకు సభ్యులు విధివిధానాలు పాటించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరిన తర్వాత రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.స్పీకర్ తనపై వ్యాఖ్యలు చేశారని, తనకు ప్రసంగించే అవకాశం ఇవ్వకుండానే సభను వాయిదా వేశారని రాహుల్ గాంధీ చెప్పారు. గతవారం కూడా ఇలానే తనను మాట్లాడనివ్వలేదని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు మాత్రం ఇది సరైన మార్గం కాదన్నారు. ఏం జరుగుతోందో తనకు తెలియడంలేదని, మాట్లాడేందుకు అనుమతి కోరినా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించే అవకాశం ఇవ్వడం సంప్రదాయమని గుర్తు చేశారు. బుధవారం లోక్‌సభ వాయిదా అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేతలతో సహా 70 మంది ఆ పార్టీ ఎంపీలు స్పీకర్‌ని కలిసి చర్చించినట్లు హస్తం పార్టీ వర్గాలు వెల్లడించాయి."నేను ఎప్పుడు లేచి నిలబడినా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు. మేం చెప్పాలనుకొనే అంశాలను లేవనెత్తేందుకు మాకు అనుమతి ఇవ్వడంలేదు. నేనేమీ చేయలేదు. ఒక్కమాట కూడా మాట్లాడకుండా కూర్చున్నా. ఏడెనిమిది రోజుల నుంచి నన్ను మాట్లాడేందుకు అనుమతించడం లేదు. ఇదో కొత్త ఎత్తుగడ. ప్రతిపక్షానికి ఇక్కడ చోటులేదు. ఇటీవల ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడినప్పుడు నేను నిరుద్యోగం గురించి మాట్లాడాలనుకున్నా, కానీ మాట్లాడేందుకు అనుమతించలేదు. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించకపోవడం అప్రజాస్వామికం" అని రాహుల్ గాంధీ అన్నారు.

**నిబంధనలు పాటించాల్సిందే!**

మరోవైపు, సభా కార్యకలాపాల సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, సభా గౌరవాన్ని కాపాడేందుకు నిబంధనలు పాటించాలని సభ్యులకు సూచించారు. సభలోని సభ్యులు హుందాగా వ్యవహరించాలని సూచించారు. సభ్యుల ప్రవర్తన ఈ సభ ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా లేదని అనేక సందర్భాల్లో తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ సభలో తండ్రీ కూతురు, తల్లీ కుమార్తె, భార్యా భర్తలు సభ్యులుగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రతిపక్ష నేత 349 రూల్ (సభలో సభ్యులు పాటించాల్సిన ప్రవర్తనా నియమావళిని సూచించే నిబంధన) ప్రకారం నడుచుకుంటారని తాను ఆశించినట్లు తెలిపారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌కు డౌట్

మొదటిపేజీ తరువాయి

పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు.సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదు అని కౌల్ అండ్ శకధర్ పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు..**

పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య..**

బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైంది. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. డీజీపీ అధికారికంగా విడుదల చేసిన లెక్క ప్రకారం గత సంవత్సరం కంటే 23 శాతం క్రైమ్ రేట్ పెరిగిందని చెప్పారు. 15 నెలల పాలనలో 9 కమ్యూనల్ రైట్స్ అయ్యాయి. ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడు. ఈ విషయాన్ని డీజీపీ ప్రకటించారు. నిన్న ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు అత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన



ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు.

**రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా?**

అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకు? రూ. 5000 కోట్లు ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? రాష్ట్ర ప్రయోజనాల విషయం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఉంది కాబట్టే తెలంగాణను నంబర్ 1 గా నిలిపాము. స్టేట్ ఓన్ టాక్స్ రెవెన్యూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ నెంబర్ వన్. అదే విషయాన్ని రేవంత్ రెడ్డి ఈరోజు చెప్పాడు అని హరీశ్‌రావు తెలిపారు.

**ఏసీడీపీ నిధులు ఇవ్వండి..**

జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండి. ఆర్థిక మాంద్యం వల్ల రూ. 70 వేల కోట్లు గండి పడిందని సీఎం చెప్పాడు కానీ, ఈరోజు మాట మార్చి 95 శాతం రియలిస్టిక్ బడ్జెట్ అంటున్నాడు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు..**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చింది. గ్రోక్‌లో బెస్ట్ సిఎం ఎవరు అని అడిగితే కేసీఆర్ అని చెపుతున్నది అని హరీశ్‌రావు తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 27 - 03 - 2025

# కంచి మల్లయ్య కు రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు అవార్డు

సేంద్రియ వ్యవసాయంలో నూతన ఒరవడి

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం ఆర్ కె ఫంక్షన్ హాల్ లో

విజయవాడ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురాం, రాష్ట్ర

సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ,

రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత వై

వెంకటేశ్వరరావు చేతుల మీదుగా

ఉగాది సందర్భంగా ప్రకృతి రత్న అవార్డు ప్రశంసా పత్రం



**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, మార్చి 26 :** కంచి మల్లయ్య రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. జిల్లాలోని భువనగిరి మండలం వీరవెల్లి గ్రామానికి చెందిన మల్లయ్య సేంద్రియ వ్యవసాయంలో నూతన ఒరవడి సృష్టించారు. కొత్త ఆలోచనలు, ఆధునిక పద్ధతులను ,అవలంబిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధిస్తున్న మల్లయ్య ను, ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు.ఉగాది పురస్కారంగా , ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం ,ఆర్ కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందించారు.విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘు రాం, రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ ఆథారిటీ చైర్మన్ శావల దేవదత్ ,రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత వై వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా ప్రకృతి రత్న అవార్డు ప్రశంస పత్రం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పుడమి పుత్ర అవార్డు గ్రహీత బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి , చాంద్ పాషా, శరత్ కుమార్ రెడ్డి, రైతు శిక్షకులు బసంపల్లి నాగరాజు, కె.వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు వ్యవసాయ రంగంలో తనదైన పద్ధతులతో సాగుబడి చేయడం వల్ల, తనకు గుర్తింపు వచ్చిందని, వ్యవసాయ అధికారులు యంత్రాంగం సలహా సూచనలు ఉన్నాయని తెలిపారు. తన సాగు బడికి గుర్తించిన పలు సంస్థలు ఇప్పటివరకు ఉత్తమ ఆదర్శ రైతుగా అవార్డులు అందుకున్నానని అందుకు సంతోషంగా ఉందని రైతులందరూ ఆధునిక నూతన పద్ధతులను ఉపయోగించి మానవాళికి కాలానుగుణ అవసరమయ్యే పంటలను పండించి సమాజ మేలు కోసం కృషి చేయాలనే ఆలోచన అని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనకు లభించిన పురస్కారానికి అందుకు సహకరించి అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.భువనగిరి మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కంచి మల్లయ్య కు సేంద్రియ వ్యవసాయం ఆధునిక పద్ధతులను అవలంబించి నందుకు రాష్ట్రస్థాయి లో గుర్తింపు వచ్చి పుడమి రత్న అవార్డుల రావడం పట్ల ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, జర్నలిస్ట్ దొంత సత్యం, తాజా మాజీ కౌన్సిలర్లు కుశంగల రాజు, పంగరెక్క స్వామి, చింతమల్ల కృష్ణ, ఉపాధ్యాయుడు ఉప్పల నరసయ్య, అరిగే శంకర్ రావుల సుధాకర్ రాజు, అరిగి మహిపాల్ అభిమానులు బంధు మిత్రులు స్నేహితులు అభినందిస్తూ హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక కాగా బుదవారం గజల్ పట్టణంలో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి, ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఐఓసీ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు, ఆత్మ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఈ ఆత్మ కమిటీలో 24 మంది డైరెక్టర్లతో చైర్మన్ పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కు సీఎం రేవంత్ రెడ్డి కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఐటీ శాఖ మంత్రి సుధీర్ బాబు కు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, మైనంపల్లి హనుమంతరావుకు, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు నాకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నాయకులకు అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రామచంద్ర రెడ్డి జాలిగామ రాజా లింగం గౌడ్, జానీ, సయ్యద్ బాబా, నాయిని తిరుపతి, గౌడ్ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాచకొండ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, గోపాల్ రావు, భాను ప్రకాష్ రావు, ఏర్ల రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా

టి యు డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలి

**చండూరు, మార్చి 26, తెలంగాణ సేన :** జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టి యు డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ అన్నారు. బుధవారం స్థానిక రాజశ్రీ బ్యాంక్ ట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడి, సవాళ్లను ఎదర్కోవాల్సి ఉంటుందన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇళ్ల స్థలాల విషయమై నివేదికలు అందించినట్లు తెలిపారు. భారతదేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం టియుడబ్ల్యూజే - ఐజేయు అన్నారు. సంఘం ఆవిర్భవించిందే జర్నలిస్టుల సంక్షేమం కోసం అని, నాటి నుండి నేటి వరకు జర్నలిస్టులకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించడం కోసం రాజీలేని పోరాటాలు చేసిన మొనగాని సంఘముగా నేడు ఈ సంఘం ఉన్నదన్నారు. నేడు జర్నలిస్టులకు అందుతున్న అక్రిడేషన్, ఆరోగ్య భీమా, ఇండ్ల స్థలాలు మొదలైన సంక్షేమ ఫలాలు కేవలం టియుడబ్ల్యూజే - ఐజేయు పోరాటాల ఫలితమేనని ఆయన తెలిపారు. ఇంకా పూర్తిగా జర్నలిస్టులకు , వారి కుటుంబాలకు యాజమాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాల ద్వారా జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. తమ సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రకాల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటాయని ఆయన తెలిపారు.జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం .యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వి చంద్రశేఖర్ రెడ్డి, వి వెంకట్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశీ, రాపోలు ప్రభాకర్, సంగేపు మల్లికార్జున్, నల్ల స్వామి, ఆడెపు శంకర్, సంగేపు మల్లేష్, రవీంద్ర చారి, ఆకుల రఘుమయ్య, ముత్యాలు, ముదుపు శ్యామ్ రెడ్డి, మహేశ్వరం సతీష్, వెంకన్న, నక్క శ్రీనివాస్, ఇడం గణేష్, జక్కుల నాగరాజు, దోటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా హనుమాన్ దాస్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ టీఎన్జీవో కార్యాలయంలో బుధవారం గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గజ్వేల్ నియోజ కవర్గ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షుడిగా హనుమాన్ దాస్ నియామక˘మయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులకు అందరికీ అండగా ఉంటూ మన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉండడానికి కృషి చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు ఎండి పాషా, శేఖర్, కోశాధికారి శ్రీకాంత్, సహాయ కార్యదర్శి రామకృష్ణ, వెంకట్ గౌడ్, ప్రచార కార్యదర్శి నవీన్, హరి గౌడ్, సలహాదారులు నారాయణ, సోషల్ మీడియా కరుణాకర్, కార్యదర్శులు నరేష్ నర్సింలు వెంకటేష్ కరుణాకర్ సునీల్ బాలగోని రేఖ గౌడ్, గజ్వేల్ మండలం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పాతతాసిల్దార్ కార్యాలయం.ఆవరణలో2 రెండవ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు సభ అధ్యక్షులుగా మునిగే యాకూబ్ నిర్వహించగా. ముఖ్య అతిథిగా జలగం రమేష్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు రెండవ రోజు చేరుకున్న దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ. నర్సంపేట తహసిల్దార్ చిత్ర పటంతోదీక్షలో కూర్చున్న అంబేద్కర్గరీబ్ బస్తీకి కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి అంబేద్కర్ నగరంగరీబ్ బస్తీలో గుడిసెలు వేసి నాలుగు సంవత్సరాలు కావస్తుంది. ఇప్పటివరకు పురుషులకు కరెంటు సౌకర్యం ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని. నీళ్ల సౌకర్యం కల్పించాలని పట్టాలి.

**ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం** .

నర్సంపేట టౌన్ లోని వరంగల్ రోడ్డు సర్వే నెంబర్ 813లో అంబేద్కర్ నగర్ గరీబోళ్ల బస్తి వాసులు గూడు లేని వాళ్ళు గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలు ఇండ్లు వేసుకుని గడుపుతున్నాం. మా ఇండ్లకు పట్టాలు. ఇంటి నెంబర్లు. కరెంటు సౌకర్యం. నీళ్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. గరీబోళ్లబస్తీలోఎండకు ఎండుతూవానకుతడుస్తూ చలికి తట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం275 గుడిసె వాసులుఅనేకఆటుపోట్లకు. క్రిమి కీటకాలకు తట్టుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాము.

**ప్రభుత్వం అధికారులు మమ్మలను గుర్తించి**

1)ఇంటి నెంబర్లు ఇవ్వాలని కోరుతున్నాం.

2) అంబేద్కర్ నగరంలోని గరీబు బస్తి కరెంటు సౌకర్యం కల్పించాలి.

3) అంబేద్కర్ నగరంలో నీళ్ల సౌకర్యం కల్పించాలని

4) ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

డిమాండ్ చేస్తున్నాం. దీక్షల్లో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు. %ా%.ఉప్పన్న మాలతీలతరత్నం రవి విమల విజయ సమ్మక్క సర్వజన విజయ సుధారాణి. స్వరూప. నిర్మల. బూపమ్మ. వనజ రామకృష్ణ నాగలక్ష్మి. రాజు. రాజమణి. చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం తప్పని యోధుడు ధర్మ బిక్షం

ధర్మ బిక్షం జీవితమంతా పేదల కోసమే

నిస్వార్థ రాజకీయ సేవల మానవతా యోధుడు ధర్మ బిక్షం



**సూర్యాపేట, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 26 :** ధర్మం తప్పని యోధుడు, పేదల పెన్నిధి, తన జీవితాన్నంత పేదవారి కోసం ధారబోసిన త్యాగజీవి, నిస్వార్థంగా ప్రజలకు రాజకీయ సేవలు అందించిన మానవతావాది బొమ్మగాని ధర్మ భిక్షం అని సూర్యాపేట అడిషనల్ పి పి నాతి సవీందర్ అన్నారు వీర తెలంగాణ విప్లవ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, గీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మగాని ధర్మ బిక్షం 114వ జయంతి సందర్భంగా బుధవారం సూర్యాపేట అడిషనల్ పి పి నాతి సవీందర్, గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ న్యాయవాదులు బొమ్మ గాని శ్రీనివాస్, తల్లమల్ల హుస్సేన్, సరిత తదితరులు సూర్యాపేటలో ధర్మ బిక్షం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సందర్భంగా సవీందర్ మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నో సమరశీల పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత ధర్మ బిక్షంకు దక్కుతుందన్నారు. సేవా నిరతి, ఇచ్చిన మాట తప్పకపోవడం, ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం కావడం, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండటం, పేరులోనే ధర్మం తప్పని వ్యక్తిగా ప్రఖ్యాతిగాంచడం ధర్మ భిక్షంకు చిన్ననాటి నుంచే అలవడిన మంచి గుణగణాలు అన్నారు. ధర్మ బిక్షం చూపిన దారిలో నేటి యువత పయనించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సవీందర్ పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దోరేపల్లి శంకర్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో రాక్షసపర్వం




**తెలంగాణ సేన న్యూస్ :** మహిళలపై పోలీసుల వేధింపులు సివిల్ మ్యాటర్ లో తలదూర్చిన సేవ ప్రజాపాలనలో బాధితులపైనే కేసులు మహిళ అని కూడా చూడకుండా సీఐ వేధింపులు బాధిత మహిళపై రౌడీ షీట్ తెరుస్తామని బెదిరింపులు కోర్టు ఆదేశాలను చెత్త బుట్టలో పడేసిన వైనం కాపాడమని 100కు డయల్ చేస్తే ఉల్టా కేసులు పెట్టిన ఖాకీలు పేరుకేమో ప్రజాపాలన, జరుగుతున్నదంతా రాక్షస పాలన, ఖాకీలను అడ్డం పెట్టుకుని ప్రజాప్రతినిధులు ముఖ్యంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చేస్తున్న దుర్మార్గాలకు అంతులేదు. దానికి పరాకాష్ట ఈ కథనం. వివరాలోకెళితే... హన్మకొండ జిల్లా, హసన్ పరి మండలం, రెడ్డిపురం గ్రామ శివారులో 126 సర్వే నంబరులో ఎకరం ఆసి కోసం గతంలో అవతలి పక్షం మధ్య సివిల్ తగాదాలున్నాయి. సదరు సర్వే నంబరులోని జాగా దుగంపుడి టేకులమ్మ భర మర్ రెడికి చెందినది. ఈ భూమి కోసం కోరులో ఇరువర్గాలు సుధీర్ల న్యాయపోరాటం చేశాయి. అయితే ఈ భూ తగాదాను పరిష్కరించేందుకు గౌరవ జిల్లా న్యాయస్థానం అడ్వకేట్ కమిషన్ ని నియమించి ఇరువర్గాలు సమక్షంలోనే వారి సమ్మతితోనే రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. హన్మకొండ జిల్లా కోరు, తెలంగాణ హైకోర్టు సైతం సదరు టేకులమ, ఆమె కుమారుడు రంజిత్ కుమార్కు అనుకూలంగా తీరు నిచింది. 2017లోనే ఈ భూ తగాదాకు కోరులు పరిష్కారం చూపించాయి. 2019 మే 31 నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ గుర్తింపుతో సదరు స్థలానికి ఇంటి పన్ను-కరెంట్ బిల్లు కడుతూ వస్తున్నారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత సదరు స్థలంపై స్థానిక ప్రజాప్రతినిధుల మనుషుల కన్నుపడింది. బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించి... కోర్టు ఆదేశాలను సైతం ముందుపెట్టినా పోలీసు-రెవిన్యూ యంత్రాంగం వాటిని పెడచెవిన పెడుతూ బాధితులను హింసిస్తుండటం ఇపుడు తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.ఈ తగాదాలోకి స్థానిక ప్రజా ప్రతినిధుల మనుషులు ముఖ్యంగా రజినీకర్ రెడ్డి కొంతమంది రౌడీలతో ఈ స్థలంపై కన్నేశాడు. 2024 మే నుంచి సదరు స్థలాన్ని కబ్జా చేసేందుకు భూ యజమానులకు ఆటంకాలు సృష్టిస్తూ వస్తున్నారు. 2024 ఆగస్ట్ 31 అర్ధరాత్రి స్థలానికి సంబంధించిన ప్రహరీ గోడను, ఇంటిని రజినీకర్ రెడ్డి మనుషులే కూల్చివేశారని బాధితుల అనుమానం. 2025 ఫిబ్రవరి 24న సీసీటీవీ కెమెరాలను సైతం చోరీ చేశారు. 2025 మార్చి 18న రజినీకర్ రెడ్డి 15 మందితో వచ్చి ఈ స్థలంలో తిష్ట వేశాడు. దాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన బాధిత మహిళ రత్న మేరి మీద దుర్భాషలాడుతూ దాడికి దిగారు. ఈ మూడు సందర్భాలలో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించగా తిరిగి వారిపైనే కేసులు నమోదు చేయడం ఇక్కడ ట్విస్ట్. ఈమొత్తం వ్యవహారంలో బాధితులనే బెదిరించేలా పోలీసులు, ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వ్యవహార శైలి తీవ్ర వివాదస్పదంగా మారింది.నిజానికి 2025 మార్చి 18న కొంతమంది గుంపుగా వచ్చి సదరు స్థలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో సీఐ రవికుమారికి ఫోన్ చేయగా 100కు డయల్ చేయిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారట. తీరా స్థలానికి వెళ్లి 100కు దయల్ చేస్తే ఆమె (%఑%. రత్న మేరి) మీదనే %ఖీ×=% ఫైల్ చేశారు పోలీసులు. అదేమని అడిగితే సదరు స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన రెవిన్యూ ఇన్స్పెక్టర్పై సదరు మహిళ దాడి చేశారని, దుర్భాషలాడారని కంప్లైంట్ కట్టారు. అక్కడితో ఆగకుండా ఆ స్థలాన్ని వదిలేసి వరంగల్ ఖాళీ చేయకపోతే సదరు మహిళ(రత్న మేరి) మీద రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని సీఐ బెదిరించాడట.ఈ వ్యవహారంలో తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం రాష్ట్రపతికి, జాతీయ మహిళా కమిషన్కు, రాష్ట్ర మహిళా కమిషన్కు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. దేశానికి రాష్ట్రపతిగా ప్రథమ మహిళ సారధ్యం వహిస్తున్న ఈ దేశంలో ఓ మహిళకు జరిగే న్యాయం ఇదేనా అని నిలదీస్తున్నారు. దీనిపై రేవంత్ సర్కారు ఎలా స్పందిస్తుందో చూద్దాం.

# మావోయిస్టు మాజీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివుడి కి ఘనంగా నివాళులు




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 26 :** తాడిత పీడిత ప్రజల నాయకుడు , మావోయిస్ట్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివుడు (కోనపూరి ఐలయ్య) అని, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మొలుగు లక్ష్మయ్య ఘనంగా నివాళులు అర్పించారు.ఐలయ్య 14 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద విప్లవ జోహార్లు అంటూ నినాదించారు.తెలంగాణ గురించి పోరాడి ప్రాణాలర్పించిన ,టిఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడి ఆశయ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణం లోని అభ్యుదయవాదులు మేధావులు నివాళులు అర్పించారు.

# రంజాన్ తోఫా పంపిణీ

మాజీ కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్మోహన్ సహకారంతో

సయ్యద్ అస్మతుల్లా జ్ఞాపకార్థం 20 వ వార్డు ముస్లింలకు అందజేశారు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 26 :** రంజాన్ పండగను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్మోహన్ సహకారంతో ముస్లింలకు తోఫా పంపిణీ చేశారు.బుధవారం ,కీర్తిశేషులు సయ్యద్ అస్మతుల్లా షా జ్ఞాపకార్థం ,20.వ వార్డు ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా, పంపిణీ చేస్తున్న క్రమంలోనే ,ఈ యేడు యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నరాల ఎట్టయ్య,సయ్యద్ ముల్తానిషా (ముత్తు),వెలిగి సురేందర్,మహమ్మద్ అక్బర్. అరుణ్ షరీఫ్ ,చాగంటి సురేష్ ,పల్లెపాటి రామాంజనేయులు, నాగారం శంకర్ ,ఉబేద్, కర్తల జగన్, మాధగోని కిషన్ బాబు,మాటూరు శివ, ఇండ్ల బాలరాజ్, సద్దాం , భీష్మ యూత్ సభ్యులు ,గాంధీనగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఉద్యమాలను నిషేధిస్తూ జారీ చేసిన సర్కులర్ ను ఉపసంహరించుకోవాలి

పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ



**మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సదస్సులు, సెమినార్లు, ధర్నాలు నిర్వహించడంపై నిషేధం విధిస్తూ ఓయూ రిజిస్ట్రార్ జారీచేసిన సర్కులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని పి.డి.ఎస్.యు. పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ డిమాండ్ చేశారు. బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమాలపై ఆంక్షలు అప్రజా స్వామికమని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన,స్వేచ్ఛ హక్కులకు పూర్తి విరుద్ధమని అన్నారు. ఉస్మానియా వేదికగా ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాలు కొనసాగాయాని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ పాత్ర మరువలేనిదని అన్నారు. తక్షణమే విసి సంబంధిత యూనివర్సిటీ అధికాఅధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఓయూ రిజిస్ట్రార్ జారీ చేసిన సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 15 రోజుల నుండి ఓయూలో స్వేచ్ఛ వాతావరణం,ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని ఓయూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలపై పోలీసులు ఉక్కు పాదం మోపుతూ విద్యార్థి సంఘ నాయకులను,విద్యార్థులను అక్రమ నిర్బంధానికి గురిచేస్తున్నారని స్వేచ్ఛ కోరే విద్యార్థులను నిర్బంధించడంతో పాటు విశ్వవిద్యాలయంలో అసాంఘిక శక్తులు చొరబడినారని తప్పుడు ప్రకటనలు చేస్తూ విద్యార్థులను గందరగోళానికి గురిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఓయూ రిజిస్టర్ వందేళ్ల చరిత్ర కలిగిన యూనివర్సిటీ ప్రజాస్వామిక వాతావరణానికి భంగం కలిగించకుండా తను జారీ చేసిన సర్కులర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పి.డి.ఎస్.యు.ఇతర విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు. మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌతమ్, ఉపాధ్యక్షులు నందీశ్వర్, సుహిత,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సౌగాత్ ఈ మోడీ క్యాంపెయిన్‌లో భాగంగా రంజాన్ తోఫాల

గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా పంపిణీ

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో

ముస్లింలకు అందజేసిన జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ గౌడ్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 26 :** సౌగాత్ ఈ మోడీ క్యాంపెయిన్ లో భాగంగా ,పట్టణంలోని ముస్లింలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా ,ఊటుకూరు అశోక్ గౌడ్ చేతులమీదుగా తోఫాలను అందజేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు సౌగాత్-ఈ-మోడీ క్యాంపెయిన్ లో భాగంగా 32 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తొఫాలు పంపిణి చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి ఆద్వర్యంలో గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ముస్లిం సోదర సోదరీ మణుల కు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తొఫాలు పంపిణి చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు మహమూద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు తడిసిన మల్లారెడ్డి, బి జె పి బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూర్ ప్రభాకర్, మాజీ అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సదానంద గౌడ్, ఎమ్.డి అస్గర్ అలీ, ఎమ్.డి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థలో అన్యాయం!



ప్రస్తుత భారత న్యాయవ్యవస్థలో సమాజంలోని వివిధ సమస్యలు ఉదాహరణకు, కులం, మతం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, స్త్రీలోలత్వం వంటి రుగ్మతలు ప్రతిఫలిస్తున్నాయి. సమాజంలో ఉన్న అవలక్షణాలు న్యాయవ్యవస్థలో కూడా కనిపిస్తున్నాయి. అయితే, సమాజంలో ఉన్న నిజాయితీపరులు, మంచి వ్యక్తులు న్యాయవ్యవస్థలో కూడా ఉన్నారు. న్యాయమూర్తులు మన సమాజం నుంచే వస్తున్నారుబీ వారు ఆకాశం నుంచి ఊడిపడటం లేదు. కాబట్టి, వారికి మనం ఇచ్చే న్యాయమూర్తి అనే గౌరవాన్ని వారు నిలబెట్టుకోవాలి. అయితే, కొందరి వల్ల న్యాయవ్యవస్థకు చెడ్డ పేరు వస్తున్నది.కోర్టులను ఆశ్రయించే క్లయింట్లు కూడా న్యాయవాదిని నియమించుకునే ముందు జడ్జిలను ఆ న్యాయవాది ప్రభావితం చేయగలడా లేదా అని పరిశీలిస్తున్నారు. ఇది న్యాయవాదికి ఒక అదనపు అర్హతగా మారింది. నీతివంతంగా పనిచేసే న్యాయమూర్తులను కూడా అవినీతి పరులుగా పేర్కొంటూ, తమ క్లయింట్ నుంచి జడ్జిని ప్రభావితం చేయాలని డబ్బులు తీసుకునే న్యాయవాదులూ ఉన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై చాలామందికి దురభిప్రాయం ఏర్పడుతున్నది. అవినీతికి పాల్పడే న్యాయమూర్తుల వల్ల రాజ్యాంగం కల్పించిన రక్షణలు దుర్వినియోగమవుతున్నాయి. ఎవరైనా వారు చేసే తప్పులను ఎత్తిచూపితే,'కంటెంప్ట్ ఆఫ్ కోర్టు' అనే రక్షణ చట్రం వారికుంది. ఇది తొలగించాలి. జడ్జిలు తప్పు చేస్తే ప్రశ్నించే హక్కుండాలి. 'ఆల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీసెస్' వెంటనే ఏర్పాటుచేయాలి. జడ్జిలు తమ సంతానాన్ని, దగ్గరి బంధువులను జడ్జిలుగా నియమించుకునే విధంగా ప్రస్తుతం ఉన్న కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలి.ఇక్కడ ఒక సంఘటనను గుర్తుచేస్తున్నాను. హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టులో ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా పనిచేసిన ఒక వ్యక్తి, ఎన్డీపీఎస్ కేసులో ఒక బాధితునికి (నేరం రుజువు కాలేదు) బెయిల్ మంజూరు చేయడానికి రూ.7.5 లక్షల లంచం తీసుకున్నాడు. సదరు జడ్జిపై నేను ఫిర్యాదు చేయగా హైకోర్టు విచారణ జరిపి సదరు జడ్జిని అరెస్టు చేయించి, జైలుకు పంపింది. 55 రోజుల జైలు జీవితం గడిపిన సదరు జడ్జి, ఆ తర్వాత ఉద్యోగం నుంచి తొలగించబడినాడు. ఇంకా విషాద విషయం ఏమంటే.. ఆ ఎన్డీపీఎస్ కేసులో అరెస్టు చేయబడిన బాధితుడు అసలు నేరమే చేయలేదు, ఆ బాధితుడి నుంచి స్వాధీనం చేసుకున్న పౌడర్ ఎన్డీపీఎస్ పదార్థమే కాదు. పాపం, ఆ బాధితుడు ఎం.టెక్. చదువుతున్న పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి. చేయని తప్పునకు జైలుకు వెళ్తే, ఆయనకు బెయిల్ రావడాని కోసం అతని తల్లి తన బంగారం తాకట్టు పెట్టింది. 60 రోజుల జైలు జీవితాన్ని అనుభవించిన బాధితుడి తల్లి జడ్జికి రూ.7.5 లక్షల లంచం ఇచ్చి బెయిల్ మీద తన కొడుకును విడుదల చేయించుకున్నది. తప్పుడు కేసులో అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు, ఆ అవినీతి జడ్జి కారణంగా పేద బ్రాహ్మణ యువకుడి కుటుంబసభ్యులు ఎంతో మానసిక క్షోభను అనుభవించారు. అతను అన్యాయంగా గడిపిన జైలు జీవితాన్ని ఎలా పరిహరించగలరు? అందుకే, ఆ బాధ్యులైన ఎక్సైజ్ పోలీసులపై 'మాలీషియస్ ప్రాసిక్యూషన్' కేసు వేయాలని నేను వారికి సలహా ఇచ్చాను. కానీ, వారు భయపడి ఒప్పుకోలేదు. ఆ జడ్జిని, అందులో పాల్గొన్నవారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు నిలబెట్టింది నాటి అవినీతి నిరోధక బ్యూరోలో పనిచేసిన పోలీసు అధికారి ఎమ్.రమణ కుమార్.చివరగా, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి మన వంతు బాధ్యతను మనం నిర్వహిద్దాం. ఎందుకంటే, న్యాయవ్యవస్థలో అవినీతి కొనసాగితే, సమాజంలో అరాచకం వస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, స్థాపన ఒక సముచిత మార్గంగా పరిగణించబడుతున్నది. ద్వారా జిల్లా న్యాయమూర్తుల నియామకంలో పారదర్శకతను పెంచి, న్యాయవ్యవస్థలో నైపుణ్యంతో కూడిన వ్యక్తులను ప్రవేశపెట్టవచ్చు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించడంలోనూ ఇది సహాయపడుతుంది. అయితే, స్థాపనపై విభిన్న అభిప్రాయాలున్నాయి. కొన్ని రాష్ట్రాలు, ఉన్నత న్యాయస్థానాలు తమ స్వయం నియంత్రణ హక్కులను పరిరక్షించుకోవడానికి ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఉన్నాయి. దీనితో, %ూ×జీూ% స్థాపనపై ఇప్పటికీ స్పష్టమైన ఏకాభిప్రాయం లేదు.న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతిని తగ్గించడానికి, న్యాయమూర్తుల నియామకంలో పారదర్శకత, సమర్థత, సమానత్వం అవసరం. వంటి సంస్కరణలు ఈ లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతాయి. అదనంగా, న్యాయవ్యవస్థలో స్వీయ నియంత్రణ విధానాలను పునఃపరిశీలించి, అవినీతి ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించవచ్చు. మొత్తంగా న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి మనమందరం బాధ్యత వహించాలి. అవినీతి, పక్షపాతం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సంస్కరణలను ప్రోత్సహించి, న్యాయవ్యవస్థలో న్యాయం, సమానత్వాన్ని స్థాపించడానికి కృషిచేయాలి. ప్రస్తుత కాల పరిస్థితుల్లో నిజాయితీగా పనిచేయడం అంత సులువు కాదు. వారిని అత్యంత ఆత్మీయతతో గౌరవిద్దాం. భారత న్యాయవ్యవస్థ వర్ధిల్లాలి.

# అంతగా ఆశించడం కూడా అత్యాశే!



రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను చూస్తుంటే%ొ% మహాకవి వేమన శతకంలోని 'అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను..' అనే పద్యం పదే పదే గుర్తుకువస్తున్నది. అటు అల్పుడు ఇటు శాంతమూర్తి బుద్ధిని పోల్చిన తీరును బేరీజు వేసుకోవాలి. ఇదే పద్యంలో 'కంచుమ్రోగునట్లు కనకంబు' అనే వ్యాఖ్యానాలను కూడా గుర్తుచేసుకోవాలి. కంచు శబ్దం చేసినట్టుగా, బంగారం శబ్దం చేయదు! అలాగే అల్పబుద్ధి కలిగినవాడిని కంచుతోనూ, శాంతమూర్తిని బంగారంతో పోల్చాడు వేమన. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్పబుద్ధి కలిగినవాడు కాబట్టే ఎప్పుడూ.. డాంబికాలు పోతూ, ఆడంబరంగా, తుపాకీ రాముడి వలె మాటలు చెప్తుంటడు. శాంతమూర్తి అయిన కేసీఆర్ ఎల్లప్పుడూ శాంతంగా ఉంటాడు. ఓటుకు నోటు కేసు లో నిందితుడైన రేవంత్‌ను, ఒంటి చేత్తో రాష్ట్రాన్ని సాధించి తెచ్చుకొని తెలంగాణను అన్నిరంగాల్లో నంబర్ వన్‌గా నిలిపిన కేసీఆర్‌తో పోల్చడమే సరికాదు. సీఎం రేవంత్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీలో నే విపరీతమైన చర్చ జరుగుతున్నది. ఓ మరుగుజ్జుకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చినందుకు ఆ పార్టీ హైకమాండ్ సిగ్గుతో తలదించుకుంటున్నట్టుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.పద్నాలుగేండ్ల ఉద్యమ పార్టీ, పదేండ్ల అధికార పార్టీ అయిన బీఆర్ఎస్‌ను కాదని, అబద్ధపు ప్రచారాలు నమ్మి ప్రజ లు కాంగ్రెస్ పారీకి ఓ అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ కంటే, కేసీఆర్ పాలనను మరిపించే విధంగా రేవంత్ పాలన ఉంటుందని తెలంగాణ ప్రజలు ఆశించారు. అందుకనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఐదేండ్లు సుభిక్ష పాలన అందించాలని, బీఆర్ఎస్ కంటే రెట్టిం పు పాలన సాగించాలని నిండైన ఆశీర్వచనం ఇచ్చారు. గాడి తప్పుతున్న పాలన పట్ల విమర్శలు గుప్పించరాదని, ఏడాది సమయం ఇవ్వాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హితవు పలికారు. తెచ్చుకున్న తెలంగాణ తెర్లవుతున్నా, తన పథకాలన్నింటినీ రద్దు చేస్తున్నా, కార్యకర్తలు, నేతలపై కేసులు పెడుతున్నా మౌనంగా ఉన్నారే తప్ప, రేవంత్‌ను విమర్శించలేదు.కానీ, సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికివొదిలి పదే పదే కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్ల దండకం తో మాట్లాడుతున్నారు. రేవంత్ వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నా, మాట్లాడాలన్నా ఆయన స్థాయికి తగ్గవారెవరున్నారని ప్రశ్నించడం తప్పా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడమే మంచిదని ఓ కొడుకుగా ఆయన తలపోయడంలో తప్పేమిటి? నిజంగా కూడా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావాలి? ఎవరితో చర్చించాలి? ఓ పక్క ఏడాదిన్నర ఏడుపుగొట్టు పాలన చూసి ప్రజల పక్షాన అసెంబ్లీకి కేసీఆర్ రావాలని, ఆయన సలహాలు కావాలని ఓ పక్క కాంగ్రెస్ సీనియర్లు అంటుంటే సారొస్తే ఏం జరుగుతుందో ముందే ఊహించి ఆయన్ను కట్టడి చేసే చర్యలకు సీఎం రేవంత్ రెడ్డి ఒడిగట్టినట్టు స్పష్టమవుతున్నది.అంటే అన్నంపెట్టిన వాడికి సున్నం పెట్టేవిధంగా ఆశీర్వచనాలందించిన కేసీఆర్‌నే తరచూ తూలనాడటం, ఆయన కుటుంబాన్ని లక్ష్యం చేయ డం ఓ అడుగు ముందుకేసి ఆయన మరణాన్ని కోరుకోవడం అంటే ముఖ్యమంత్రి తన స్థాయిని తానే దిగజార్చుకోవడం. ఆరోగ్యంగా , ఆపద్బాంధవుడిలా ఉం డే కేసీఆర్ మార్చురీకి పోవాలని నీచ బుద్ధితో సీఎం రేవంత్ ఎందుకు కోరుకుంటున్నరు? ఎంత శత్రువై నా, పగ, ప్రతీకారం ఉన్నా ఎదుటి వ్యక్తి మరణాన్ని ఎలా కోరుకుంటారు? అసలు రేవంత్ ఉద్దేశమేమిటన్న చర్చ జోరుగా సాగుతున్నది.ఓ పక్క కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన విలువైన సూచనలు పాలన అనుభవాలు తెలంగాణ కు అనివార్యమని స్పీకర్, మంత్రులు సహా కాంగ్రెస్ పార్టీ సీనియర్లు నేరుగా వెళ్లి బతిమిలాడుతుంటే ఇం కోపక్క సీఎం రేవంత్ కేసీఆర్‌ను కేంద్రంగా చేసుకుని 15 నెలల నుంచి చేస్తున్న విమర్శలను చూస్తుంటే నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తూ కడుపులో విషపు కత్తులు పెట్టుకు తిరుగుతున్నట్టుగానే కనిపిస్తున్నాయి. రాష్ట్రాన్ని తెచ్చిన పెద్దాయన మరణశాసనా న్ని స్వయంగా సీఎం లిఖించడాన్ని తెలంగాణ సమా జం నిశితంగా గమనిస్తున్నది.కేసీఆర్ స్ట్రెచ్చర్ మీద ఉన్న తెలంగాణ వాదానికి ఊపిరిపోసి రాష్ట్రాన్ని సాధించినవారు. మార్చురీకి మర్లుతున్న రైతుల జీవితాలను మార్చడానికి భగీరథ తపస్సు చేసినవారు. వలస పాలకుల చేతిలో జీవచ్ఛవంలా ఉన్న తెలంగాణకు జీవం పోసినవారు. నీళ్లు లేక నెర్రలు బారిన ఈ నేలకు కృష్ణా, గోదావరి జలాలతో దూప తీర్చినవారు. అన్నం మెతుకు దొరకని తెలంగాణను అన్నపూర్ణగా మార్చినవారు. షాక్‌లు ఇచ్చే కరెంటును సరిచేసి 24 గంటల వెలుగులు విరజిమ్మేలా చేసినవారు. తెర్లయిన తెలంగాణ బతుకుల కు తెరచాపై గమ్యం చూపినవారు కేసీఆర్. బక్క పలుచని మనిషైనా ఉక్కు గుండె గలవాడు కేసీఆర్. గడ్డి పోచ లెక్క పదవులను విసిరేసి తెలంగాణను సాధించి ప్రజల హృదయాలను గెలుచుకున్నవారు కేసీఆర్. అలాంటి ధీశాలిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన వ్యాఖ్యల పట్ల యావత్తు తెలంగాణ సమాజం తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తున్నది. హోదా, వయస్సు, యశస్సు గుర్తెరుగకుండా ఉచ్ఛం, నీచం తేడా తెలియని సభా నాయకుడి మధ్య కూర్చుంటే సభకే అవమానం.కేసీఆర్ ఇవాళ అధికారంలో లేకపోవడం వల్ల ఆయన లోటు స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. నిర్బంధకాండ, అక్రమ కేసులు, అరెస్టులు నిత్యకృత్యమయ్యాయి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి జీవనాడిగా నిలిచిన రైతు బంధును కోల్పోయారు. మత్స్యకారులు చేప పిల్లల పంపిణీ కోల్పోయారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దళిత బంధును కోల్పోయారు. బీసీలకు బాసటగా నిలిచిన బీసీ బంధును కోల్పోయా రు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు కేవలం వ్యక్తిగత కక్షతోనే చరమగీతం పాడాడు.గుర్రానికి వేగం ఉండాలి. ఏనుగుకు బలం ఉండా లి. రాజుకు పాలనాదక్షత ఉండాలి. మంత్రికి తెలివి ఉండాలి. బంటుకు భక్తి ఉండాలి. సేనాధిపతికి వ్యూహం ఉండాలి. సైనికుడికి తెగింపు ఉండాలి. ఇవన్నీ కలగలిపే రాజ్యం, ఆ రాజ్యం సుభిక్షం. పై లక్షణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవ్వరికీ ఏ ఒక్క లక్ష ణం లేదన్నది సుస్పష్టం. అసమర్థుడి చేతిలో రాష్ట్రాన్ని పెట్టి ఫలితాలు ఆశించడం వృథా ప్రయాస. అబద్ధాలు, మోసాల్లో రాటుదేలిన ముఖ్యమంత్రి రేవంత్ నుంచి తెలంగాణ సమాజం ఇంతకన్న ఎక్కువగా ఆశించడం కూడా దండుగే.

# అడ్డగోలు అంకెలు, అబద్ధాల రంకెలు

బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి ముఖచిత్రం. బడ్జెట్ అంటే ఓ భరోసా, బతుకుదెరువు. కానీ, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో రెండోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మరోసారి అంకెలు రంకెలేసినయి. ఒక ఆర్థిక వ్యవస్థ బాగుందని చెప్పేందుకు మూలధన వ్యయం, అప్పుల వృద్ధి తీరును పరిగణిస్తారు. ఆ లెక్కలన్నీ ఒకటికి పది సార్లు చూశాక అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడతారు. ఆ పద్దుపై ప్రజా సమూహంలో చర్చించే క్రమంలో ఆర్థిక క్రమశిక్షణ, పాలనానుభవం, రాష్ట్ర భవిష్యత్తుపై ఓ విజన్ ప్రస్ఫుటమవుతుంది.బడ్జెట్‌లో అందమైన అబద్ధాలతో అంకెలేసినా, మందబలంతో రంకెలేసినా కాగ్ లెక్కలు, అధికార గణాంకాలెవ్వరూ దాచి పెట్టలేరు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రోజురోజుకు ఏ విధంగా ఏమార్చుతున్నదో ఇటీవలి బడ్జెట్ స్వరూపం స్పష్టం చేస్తున్నది. ఆర్థిక క్రమశిక్షణలో, జవాబుదారీతనంలో కేసీఆర్‌ను మించినవారెవ్వరూ లేరని భట్టి పద్దు రూడీ చేస్తున్నది. 2025-26 వార్షిక బడ్జెట్ రంగులతో మెరిపించడం తప్ప, జనాన్ని మాత్రం మురిపించలేదు. ఈసారి కేవలం 5 శాతంతో పెంచిన బడ్జెట్ చూస్తే దున్నపోతుకు పాలు పిండినట్టుంది. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క రెండోసారి ప్రవేశపెట్టిన రూ.3,04,965 కోట్ల బడ్జెట్ నీటి బుడగ వంటిదే. ఆయన పద్దులో ఆదాయం అంతకంతకూ క్షీణిస్తున్నదని తెలియజేస్తున్నది.తెలంగాణ సహజ సంపదను అమ్మేయాలనే స్పష్టమైన కుట్ర ఈ బడ్జెట్ ద్వారా తేటతెల్లమైంది. గచ్చిబౌలిలో 400 ఎకరాలను వేలం వేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే పారిశ్రామిక భూములు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చి, ఇప్పుడేమో హెచ్ఎండీఏ ఆస్తులు తాకట్టు పెట్టి మరో 20 వేల కోట్ల అప్పు తెస్తమని నిండు అసెంబ్లీలో చెప్పడం విడ్డూరం. హెచ్ఎండబ్ల్యూఎస్, జీహెచ్ఎంసీ ఆస్తులు తాకట్టు పెట్టి మరో రూ. 20 వేల కోట్ల అప్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. హౌజింగ్‌బోర్డు భూముల అమ్మకం ఇప్పటికే షురూ అయింది. మొత్తంగా ఆస్తులు తాకట్టు పెట్టి, అమ్మి రూ.50 వేల కోట్ల డబ్బు సమీకరించే ప్రయత్నం చేస్తుండటం శోచనీయం.శాఖల వారీగా ప్రతి చోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12 శాతం ఎక్కువగా చూపించి రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను మోసం చేశారు. సమగ్ర సర్వే పేరి ట బీసీల సంఖ్యను తగ్గించిన రాష్ట్ర ప్రభు త్వం, బడ్జెట్‌లో వారిని నిట్టనిలువునా మోసం చేసింది. గత బడ్జెట్‌లో రెవెన్యూ అంచనాలకు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులకు ఏ మాత్రం సంబంధం లేదని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందంటూనే బడ్జెట్‌ను భారీ అంచనాలు, కేటాయింపులతో మెరిపించే ప్రయత్నం చేశారు. ఎన్నికల ముందు అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగింది. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. మరి 15 నెలలపాటు పాలించిన తర్వాత కూడా అలాగే వ్యవహరించారు. పలు ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా, కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. శాఖలవారీగా ప్రతి చోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12 శాతం ఎక్కువగా చూపించి రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను మోసం చేసారు. సమగ్ర సర్వే పేరిట బీసీల సంఖ్యను తగ్గించిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్‌లోనూ వారిని నిట్టనిలువునా మోసం చేసింది.గత బడ్జెట్‌లో రెవెన్యూ అంచనాలకు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులకు ఏ మాత్రం సంబంధం లేదని బడ్జెట్ నిరూపించింది. రాష్ట్ర ఆర్థిక ప్రగతిని, ప్రజల జీవన విధానాన్ని మార్చిన కేసీఆర్ సంక్షేమ పథకాల ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. అంతేకాదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన పథకాలకు కూడా 2025-26 బడ్జెట్‌లో చోటు దక్కకపోవడంపై తెలంగాణ సమాజం ఇక పేరు మార్చిన రైతు భరోసాకు కేటాయింపులను రూ.12 వేల కోట్లకు కుదించారు. వానకాలం ఎగనామం పెట్టారు. యా సంగికి రెండు ఎకరాలకే పరిమితం చేశారు. ఈ బడ్జెట్‌లోనూ కౌలు రైతుల ప్రస్తావన లేదు. ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలకు ఈ సారి పద్దులో దళితబంధు ప్రస్తావనే లేదు. కేసీఆర్ కిట్, న్యూ ట్రిషన్ కిట్, సీఎం బ్రేక్‌ఫాస్ట్‌పై బడ్జెట్ ప్రసం గం లో ఊసే లేదు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తి పోతల సాగునీటి ప్రాజెక్టుల గురించి మాటే లేదు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు కాంగ్రెస్ ప్రభు త్వం చరమగీతం పాడింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పైశాచికానికి పరాకాష్ఠ.సీఎం రేవంత్ అహం, అహంకారం, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం కుంటుపడింది. హైడ్రా, మూసీ విధ్వంసంతో నిర్మాణరంగాన్ని కుదేలు చేసిన సీఎం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆర్థికమాంద్యం బూచి చూపెడుతుండటం విచారకరం. దేశంలో ఎక్కడా, ఏ రాష్ట్రానికీ లేని ఆర్థికమాంద్యం ఒక్క తెలంగాణకే వచ్చిందా? రేవంత్ పాలసీల వల్ల, రివెంజ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం కుంటుపడిందనే విషయం వాస్తవం కాదా? అవగాహన లేమి వల్ల ఆర్థికవృద్ధి నేల చూపులు చూస్తుందనేది నిజం కాదా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు రాష్ట్రంలోని ప్రజలే సమాధానాలు చెప్తుండటం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిది.

# గ్రోక్.. బీజేపీకి షాక్

ఐటీ విప్లవం తెచ్చిన సమాచార విస్ఫోటనంలో చాలామంది గాలివాటుగా కొట్టుకుపోతున్నారు. కల్లబొల్లి కబుర్లు, కాకమ్మ కథలు నమ్మి అభిప్రాయాలు ఏర్పరచుకుంటున్నారు. 'వాట్సాప్ యూనివర్సిటీ' అనే మాట అలా ప్రాచుర్యం లోకి వచ్చిందే. ఈ మాయమాటల వలయాన్ని ఒడుపుగా ఉపయోగించుకుని బీజేపీ వంటి పార్టీలు లబ్ధిపొందిన మాట ఎవరూ కాదనలేరు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, నాయకుల వ్యక్తిపూజను ప్రోత్సహించడం వంటివి సాంఘిక మాధ్యమాల ద్వారా యథేచ్ఛగా జరుగుతుండటం మనం చూస్తూనే ఉన్నాం.ప్రధాని నరేంద్ర మోదీ గురించి విశ్వగురు అంటూ ఊదరగొట్టడం తెలిసిందే. అయితే ఏఐ చాట్‌బాట్లు, విశేషించి గ్రోక్ రంగం మీదకు రావడంతో కథ ఉల్టా అయ్యింది. పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్' ప్లాట్‌ఫాంపై గ్రోక్‌ను ఇటీవలే ఆవిష్కరించారు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా నిర్మొహమాటంగా, కొంచెం సరదాగా, కొద్దిపాటి హిందీ, ఇంగ్లీషు బూతు మాటలతో అభిప్రాయాలు వెల్లడించడం దీని ప్రత్యేకత. ఈ సంగతి మస్క్ స్వయంగా చెప్పుకున్నారు. ఇలా కుండబద్దలు కొడుతున్న ఈ చాట్‌బాట్ బీజేపీకి కంటగింపుగా మారింది. గ్రోక్ రాకతో వారి ఫేక్ ప్రచార ధాటికి అడ్డుకట్ట పడుతున్నది.వివాదాస్పద అంశాలపై గ్రోక్ ఇస్తున్న సమాధానాలు రాజకీయ దుమారాన్ని సృష్టిస్తున్నాయి. ఉదాహరణకు ఫేక్ న్యూస్ వండివారుస్తున్నవారి జాబితాను కోరినపుడు పలువురు ప్రముఖ బీజేపీ వాట్సప్ ప్రచారకర్తల పేర్లను అది సూచించింది. అదే విధంగా ప్రధాన స్రవంతి మీడియాను బీజేపీ అదుపు చేస్తున్నదనేది మరో సమాధానం. అంతేకాకుండా బీజేపీ జాతీయ నాయకత్వంపై, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీపై గ్రోక్ వెలువరించిన అంచనాలు వైరల్ అయ్యాయి. మరోవైపు తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రి అని గ్రోక్ తేల్చిచెప్పింది. జీఎస్డీపీ వృద్ధి, మౌలికరంగ విస్తరణ, మానవ అభివృద్ధి సూచీ ఆధారంగా ఈ నిర్ధారణకు రావడం విశేషం.బీజేపీని గ్రోక్ సమాధానాలు ఇరకాటంలో పడేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ చాట్‌బాట్ గురించి ఎక్స్ యాజమాన్యంతో 'సంప్రదింపులు' జరుపుతున్నట్టు వార్తలు వెలువడటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం గ్రోక్‌పై నేడో రేపో నిషేధం విధించబోతున్నదా? అనే చర్చ కూడా జరుగుతున్నది. అదే జరిగితే వాక్ స్వాతంత్ర్యం మాటేమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. అయితే చాట్‌బాట్‌ను ఓ వ్యక్తిగా భావించాలా? అది ఇచ్చే సమాధానాలకు ఎవరు జవాబుదారీ వహించాలి? వ్యక్తుల వాక్ స్వాతంత్ర్యంపై విధించే నియంత్రణలు గ్రోక్ వంటి ఏఐ చాట్‌బాట్‌పైనా ప్రయోగించవచ్చా?అనే ప్రశ్నలూ ఈ సందర్భంగా ఎదురవుతున్నాయి. ఏదేమైనప్పటికీ ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు చాట్‌బాట్‌పై నిషేధాస్త్రం ప్రయోగించాలని, లేదా నియంత్రించాలని కేంద్రం భావిస్తే అది ఏమాత్రం హర్షణీయం కాదు. పార్టీలు ఫేక్ ప్రచారాలు జరపడమూ అభిలషణీయం కాదు. కల్లబొల్లి కబుర్లు, బూటకపు మాటలు ఎల్లకాలం నిలబడవు. ప్రభుత్వం తెచ్చే నియంత్రణ చివరకు నియంతృత్వంగా పరిణమిస్తుందనేది అందరూ గుర్తుంచుకోవాలి.

## పిడికిళ్లు ఎత్తితే సంకెళ్లు వేస్తారా?



ఒక వైపు అధికార కాంగ్రెస్ 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' తమ 7వ గ్యారెంటీగా నిత్యం ప్రకటిస్తుండగా, మరోవైపు రాష్ట్ర రాజధాని నడిబొడ్డున వందేండ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో 'ప్రజాస్వామిక హక్కుల'పై ఆంక్షలు విధించడం తీవ్ర చర్చకు దారితీస్తున్నది. చదువుతూనే పోరాటాలకు ఊపిరులూదిన చరిత్ర ఓయూ విద్యార్థుల సొంతం. నాటి వందేమాతర ఉద్యమం నుంచి మలి తెలంగాణ ఉద్యమం దాకా ఓయూ గడ్డ ముఖ్య భూమిక పోషించింది. ఉమ్మడి ఏపీలో ఇలాంటి నిషేధాజ్ఞలు విధిస్తే మలిదశ తెలంగాణ ఉద్యమం మహోద్యమంగా రూపాంతరం చెందేదా ? ఒక్కసారి ఆలోచించండి. శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు. ఈ విషయం అధికారులు, పాలకులు గుర్తెరగాలి. సమాజ ప్రగతికి వర్సిటీ విద్య ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం సమస్యల వలయంలో చిక్కుకున్న వర్సిటీలను ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతించాల్సిందే. కానీ, ఓయూలో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు గొంతు ఎత్తవద్దు (నిరసనలు, నినాదాలు, ఆందోళనలు నిషేధం), ఎత్తితే కఠిన చర్యలుంటాయని ఓయూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. ఇది సీఎం రేవంత్‌కు తెలియకుండా జరిగే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే కీలక విద్యాశాఖ ఆయన వద్దే ఉన్నది. ఓయూ ప్రాంగణంలోని కళాశాలలు, వసతిగృహాల్లో సమస్యలు బలంగా తిష్ఠ వేశాయి. ప్రభుత్వం గత, ప్రస్తుత బడ్జెట్‌లో సైతం వర్సిటీలకు అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం గమనార్హం. అంతేకాకుండా ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు అంశం అటకెక్కింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం ప్రతి డిపార్ట్ మెంట్‌లో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఒక ప్రొఫెసర్ పోస్టుండాలి. కానీ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా (వీరనారీ చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం) వర్సిటీతో కలుపుకొని మొత్తం 12 వర్సిటీల్లో 70 శాతం బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేదు, అరకొర వేతనాలతో వారు కుటుంబాలను పోషించుకునే దుర్భర పరిస్థితి ఏర్పడింది. సీనియర్ ఫ్యాకల్టీ లేకపోవడంతో పరిశోధనలు ముందుకు సాగడం లేదు. మౌలిక వసతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు, బ్లేడ్లు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ సమస్యల ప్రభావం చదువులపై పడుతున్నది. 'పట్టాలు పొందే సంగతేమో గానీ, సురక్షితంగా బయటపడితే చాలన్నట్టుగా' పలు హాస్టళ్లలో పరిస్థితి దాపురించింది. పరీక్షా ఫీజులు అమాంతంగా పెరిగాయి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల మంజూరులో కూడా అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ప్రైవేటు వర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలుచేయడం లేదు. తక్షణమే వర్సిటీలను ప్రక్షాళన చేయాలని సూచిస్తూ ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ప్రభుత్వానికి తమ నివేదికను సైతం అందించింది. హక్కుల కోసం ఉద్యమిస్తే దివ్యాంగ విద్యార్థులను అరెస్టు చేయించడం బాధాకరం. గ్రంథాలయాల్లో సమస్యలు పేరుకుపోయాయి. పరిసరాల్లో రక్షణ కొరవడింది. పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలంటూ.. 'భారత రాజ్యాంగం'లోని ఆర్టికల్-19కు లోబడి శాంతియుత మార్గంలో పలుమార్లు విద్యార్థులు నినదించారు, నిరసన తెలిపారు. ఇదెలా 'ప్రతికూల ప్రభావం' అవుతుంది? చదువుతూ పోరాడటం తప్పా? నినదిస్తే సంకెళ్లు వేస్తారా? ఇటీవల నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2024 కింద కేంద్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసిన ఓవరాల్ విభాగం జాబితాలో వందేండ్ల చరిత్ర కలిగిన ఓయూ 70వ స్థానానికి దిగజారిన విషయం తెలిసిందే. సమస్యలు పరిష్కరించమని వినతులు 'వీసీకిచ్చినా.. ఆ 'మూసీకిచ్చినా ఒక్కటే' అని దివంగత కవి అలిశెట్టి ప్రభాకర్ ఓ సందర్భంలో మినీ కవిత రాశారు. ఇప్పుడు అది అబద్ధమని ప్రస్తుత వీసీ నిరూపించాల్సిన అవసరం ఉన్నది. ఓయూ ప్రాంగణంలోని కళాశాలలు, విభాగాల పరిసరాల్లో ధర్నాలు, ఆందోళనలు, నినాదాలు నిషేధమంటూ జారీచేసిన ఉత్తర్వును తక్షణమే రద్దుచేయాలి. తన ప్రమాణ స్వీకారం రోజునే 'ప్రగతి భవన్' కంచెలు తొలగించి 'ప్రజాపాలన'ను ప్రారంభించామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సీఎం రేవంత్ ఈ అంశంపై స్పందించి, ఇలాంటి అప్రజాస్వామిక చర్య పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలి. లేకుంటే న్యాయమైన హక్కుల సాధన కోసం విద్యార్థులు మహోద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి అనివార్యం అవుతుంది.

## బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..? ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?



వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.

### మోతాదు మించకూడదు..

బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

### పొట్టలోని అసౌకర్యానికి..

కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

### శిరోజాలు, చర్మానికి..

బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది. కొన్ని దేశాలకు చెందిన వారు తరచూ బీర్ బాత్ చేస్తుంటారు. బీర్‌తో స్నానం చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నమ్ముతారు. బీర్‌ను సేవిస్తే చర్మం పీహెచ్ విలువ సరైన స్థితిలో ఉంటుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీర్ వల్ల వయస్సు మీద పడడం కనబడదు. వృద్ధాప్య చాయలను బీర్ కనిపించనివ్వదు. బీర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ముడతలను తగ్గిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా కాపాడుతాయి. ఇలా బీర్‌తో పలు ప్రయోజనాలను పొందవచ్చు. కానీ మోతాదులో సేవిస్తేనే ఈ లాభాలు ఉంటాయి.

# గొంతు నులుముతున్న డీ లిమిటేషన్




ఈస్టిండియా పాలకులు భారతదేశాన్ని నాడు తమ వలస (బానిస) దేశంగా రూపొందించుకున్నారు. అంటే పాలిచ్చే పాడి ఆవుగా తమ గాటన కట్టేసుకున్నారు. భారతీయులనే లేగదూడల గొంతు తడుపుతూ కడవల కొద్దీ పాలు పితికి తమ దేశానికి కబళించుకువెళ్లారు. నేడు దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకొని 'ఒక దేశం -ఒకే భాష -ఒకే జీఎస్టీ -ఒకే ఎన్నిక -ఒకే జాతీయ విద్యా విధానం -డీ లిమిటేషన్' అనే లింకుల గొలుసుతో నార్త్ ఇండియా పాలకులు తమ గాటన కట్టేసుకోబోతున్నారని వాపోతున్నారు దక్షిణ భారతీయులు. 'జనాభాను నియంత్రించండి! దేశాభివృద్ధికి తోడ్పడండి!' అన్న నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కుటుంబ నియంత్రణను పాటించటమే కాదు, గణనీయ ఆర్థికాభివృద్ధినీ సాధించాయి దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ, అవిద్య, అంధ విశ్వాసాలలో కూరుకుపోయి, జనాభా నియంత్రణను పాటించని కారణంగా అత్యధిక జనాభాకు, పేదరికానికి నిలయాలయ్యాయి ఉత్తర భారత రాష్ట్రాలు. నేడు 'ఆదాయం కొద్దీ జీఎస్టీ- జనాభా కొద్దీ ఆదాయం పంపిణీ' అంటూ%ొ% 1.రూపాయి జీఎస్టీని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అందులోనుంచి సగటున 0-30 పైసలు విదిల్చుతున్నారు. అదే రూపాయినందిస్తున్న ఉత్తరాది రా ష్ట్రాలకు వారిచ్చిన రూపాయికి అదనంగా 3 రూపాయలు కలిపి, సగటున 4 రూపాయలు కట్టబెడుతున్నారు నార్తిండియా పాలకులు. నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించినందుకు, దక్షిణాది రాష్ట్రాలకు వారు విధిస్తున్న కఠి న శిక్ష అని వాపోతున్నాయి దక్షిణ భారత రాష్ట్రా లు. 2.ఒకే జాతీయ విద్యావిధానం పేరిట, హిందీ భాషా సంస్కృతులతో దక్షిణాది భాషా సంస్కృతులపై దాడి పూనుకోవటం మరో శిక్ష. 3.తమ చేతి రిమోట్ లాంటి గవర్నర్ల నియామకం ద్వారా దక్షిణ భారత రాష్ట్ర ప్రభుత్వాలను శాసించటం, ఇంకో శిక్ష. 4.రేపో, మాపో 'డీ లిమిటేషన్' అంటే, జనాభా ప్రాతిపదికన 'ఎంపీ' సీట్ల పెంపు పేరిట, అధిక జనాభా గల ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భారీగా ఎంపీ సీట్లను పెంచుకొని, తద్వారా ఎ.దక్షిణ భారత ఎంపీలతో పనిలేకుండానే అధికారాన్ని చేయటం. బీ.దక్షిణ భారత గొంతును పార్లమెంట్‌లో వినపడకుండా చేయటం. సీ.దక్షిణ భారతాన్ని అణచివేసే చట్టాలను, సంఖ్యాబలం, లేమితో వాటిని అడ్డుకోలేని బలహీన రాష్ట్రాలుగా రూపొందించి, దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకోవాలనుకోవటం అతి పెద్ద శిక్ష. ఇప్పటికే 1.కడివెడు జీఎస్టీని ఇస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు ముంతెడు విదిల్చటమే కాదు, 2.దక్షిణ భారత జల వనరులు, ఖనిజాల మీద వారి అజమాయిషీయే. 3.దక్షిణ భారత సాగర తీర భూములను ఖనిజాలను నార్తిండియా పాలకులు తెగనమ్ముకునే చట్టాలూ చేశారు. 4.ఇంకా దయనీయమేమంటే, గంపెడు ఆదాయాన్నిస్తున్న దక్షిణ భారత రైల్వే జోన్‌కు బుట్టెడు నిధులు విదిల్చి %-% బుట్టెడు ఆదాయాన్నిస్తున్న ఉత్తర భారత రైల్వే జోన్‌కు గంపెడు నిధులు కుమ్మరించటం. 5.అంతేకాదు, 'నవరత్న' హోదాను, ప్రపంచఖ్యాతిని పొంది, వేలాది ఎకరాలలో విశాఖ సాగరతీరాన విస్తరించి ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం, దానికి గనులు కేటాయించకుండా, ఉద్దేశపూర్వకంగా అప్పుల్లోకి నెట్టి, దాన్ని ఆశ్రిత కార్పొరేట్లకు కట్టబెట్టజూస్తున్న అడ్డుకోలేని, కనీసం ప్రశ్నించలేని అసహాయులను చేశారు దక్షిణ భారతీయులను. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా నియంత్రణ వల్ల ఎంపీ సీట్లు తగ్గి నార్తిండియా పాలకులను కనీసం ప్రశ్నించలేని, బలహీన స్థితిలో ఉన్నయి దక్షిణాది రాష్ట్రాలు. డీ లిమిటేషన్‌తో ఉనికినే కోల్పోయే ప్రమాదం ముంచుకొస్తుందన్న వాస్తవాన్ని గుర్తించి, దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను ముందుగానే హెచ్చరించిన దీర్ఘదర్శి తమిళనాడు సీఎం స్టాలిన్. డీలిమిటేషన్ ప్రమాదం స్టాలిన్ ఊహ కాదు, ఈపాటికే నార్తిండియా పాలకులు రూపొందించుకున్న ప్రణాళిక అది! ఇప్పుడున్న 543 ఎంపీలకు అదనంగా 300 ఎంపీలను, ఉత్తరాది హిందీ రాష్ట్రాలలోనే పెంచుకోవాలన్నది వారి ప్రణాళిక. 'దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గవు' అన్న అమిత్ షా ప్రకటనకు అర్థం పెరగవు అనే కదా! 888 ఎంపీలు కూర్చునేంత సువిశాల పార్లమెంట్ భవన నిర్మాణం, వారి ముందస్తు ప్రణాళికకు నిలువెత్తు నిదర్శనం అంటున్నారు రాజకీయ పరిశీలకులు. దక్షిణ భారతాన్ని కాంగ్రెస్ వాళ్లు రబ్బరు సుత్తితో మోదితే బీజేపీ వారు ఇనుప సుత్తితో మోదుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలకు గల తేడా అంతే. ఇప్పటి నార్తిండియా పాలకుల ఎత్తుగడలు, ఒకప్పటి ఈస్టిండియా వారి ఎత్తుగడలను గుర్తుకుతెస్తున్నాయంటూ వాపోతున్నారు దక్షిణ భారతీయులు. ఈస్టిండియా పాలకుల ఎత్తుగడలు: 1.హిందూ, ముస్లిం రాజ్యాల మధ్య మత విద్వేష వ్యాప్తి ద్వారా, మెజారిటీ హిందూ రాజుల సమీకరణతో ముస్లిం రాజులను హతమార్చి వారి రాజ్యాలనాక్రమించారు. 2.హిందూ రాజులలో ఒకరికి మద్దతిస్తూ మరొకరిని హతమార్చుతూ అంతిమంగా హిందూ రాజ్యాలనూ దురాక్రమించారు. 3.ఆంగ్లభాష నేర్చినవారికీ ప్రభుత్వోద్యోగాలనూ - పదవులనూ కట్టబెడుతూ తమ భాషా, సంస్కృతులను విస్తరింపజేసుకున్నారు. 4.భారతదేశ ఖనిజ సంపదను తమ కార్పొరేట్లకు కట్టబెట్టుకున్నారు. 5.తమను ప్రశ్నించే పత్రికలను నిషేధించి, తాము చెప్పింది రాసే మీడియాను ప్రోత్సహించారు. ఆ ఎత్తుగడలతోనే భారతదేశాన్ని 200 ఏండ్ల పాటు తమ పాడి పశువుగా వాడుకున్నారు. నేటి నార్తిండియా పాలకులు గూడ 1.'హిందుత్వ' నినాదంతో మెజారిటీ హిందూ ఓటర్ల సమీకరణతో అధికారాన్ని దక్కించుకున్నారు. 2.'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదంతో ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపి, మరో ప్రాంతీయ పార్టీని నిర్వీర్యం చేయటం ద్వారా 'ప్రాంతీయ పార్టీల ముక్త భారత్' లక్ష్యంతో దూసుకువెళ్తున్నారు. 4.హిందీ నేర్చిన వారికి ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఇస్తూ తమ భాషా సంస్కృతులను విస్తరింపజేసుకుంటున్నారు. 5.తమను నిలదీసే మీడియాను, జర్నలిస్టులను అణచివేస్తూ, తమను ఆకాశానికెత్తే మీడియాను ప్రోత్సహిస్తున్నారు. అందుకే, నాటి ఈస్టిండియా పాలకుల లాగే నేటి నార్తిండియా పాలకులు గూడ దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా చేసుకుంటారన్న భయాందోళనలో మునిగి తేలుతున్నారు దక్షిణ భారతీయులు. అందుకే కాంగ్రెస్, బీజేపీల నార్తిండియా పాలకులారా.. ఇప్పటికైనా దయచేసి మీ విధానాలను మార్చుకొని, దక్షిణ భారతీయుల భయాన్ని తొలగించండి. ముఖ్యంగా 'డీ లిమిటేషన్ ప్రక్రియను' జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రతి రాష్ట్రానికి మినిమం 20 ఎంపీలు మాగ్జిమమ్ 50 ఎంపీలుండేలా, అఖిల పక్షాల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించండి. తద్వారా, ప్రతి రాష్ట్రానికీ మేము భారతదేశ భాగస్వాములమేనన్న భరోసాను కల్పించండి. అలా జాతీయ సమైక్యతను కాపాడండి, లేకుంటే.. పాక్ పాలకుల నిరంకుశ, అణచివేత, దోపిడీ విధానాలకు విసిగి నాడు బంగ్లాదేశ్ విడిపోయింది. ఐనా సరే, పాక్ పాలకులు తమ విధానాలను మార్చుకోని కారణంగా నేడు 'బలూచిస్థాన్' విడిపోయేందుకు ఉద్యమించింది. పాక్ పరిణామాలను చూసైనా నార్తిండియా పాలకులు, తమ విధానాలను మార్చుకుంటారని, ఇటు దక్షిణ భారత, అటు ఈశాన్య రాష్ట్రాల ఉద్యమాలకు బీజాలు పడకుండా, భారత జాతీయ సమైక్యతను కాపాడుతారని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మాదిగ బిడ్డలపై మనసులేని సర్కార్



ఎస్సీల సంక్షేమ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు ఏడాదిన్నర పాలనా కాలంలో ఎస్సీల సంక్షోభ రాష్ట్రంగా మార్చింది. తరతరాలుగా వెంటాడుతున్న వివక్ష, అణచివేత, అసమానత, అందుబాటులో లేని విద్య వెరసి సామాజిక, రాజకీయ, ఆర్థికరంగాల్లో ఎస్సీలు వెనుకబాటుతనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాలుగా పోరాటాలు సాగాయి. ఉమ్మడి ఏపీలో ఎస్సీ సబ్‌ప్లాన్ అడుగు ముందుకు పడని దుస్థితి. పేరుకే బడ్జెట్‌లో కొండంత నిధుల కేటాయింపులున్నా, ఆచరణలో అవి రవ్వంతైనా ఖర్చుకాకపోయేటివి. పైగా ఆ నిధులను పక్కదారి పట్టించేవాళ్లు. ఖర్చంతా కేవలం కాగితాలపైనే. దళితులపై ప్రేమంతా మాటల్లోనే. ఇదీ%ొ% ఎస్సీలను నాటి పాలకులు వంచిస్తూ వచ్చిన తీరు! అదే ఆనవాయితీని ఇప్పుడున్న రేవంత్ సర్కార్ కొనసాగిస్తున్నది! 2023 నవంబర్‌లో ఎస్సీల గురించి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీల అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలపై హామీ ఇచ్చారు. పాలనలోకి వచ్చి సుమారు ఏడాదిన్నర పూర్తవుతున్నా నేటికీ ఎస్సీ అభివృద్ధి శాఖకు కనీసం మంత్రిని కూడా నియమించని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నది. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం 2017 పూర్తిగా విస్మరించిన ముఖ్యమంత్రి ఆ శాఖలను తన దగ్గరే పెట్టుకొని ఈ ఏడాది కాలంలో ఏ ఒక్కరోజు కూడా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించలేదు. ఎస్సీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌కు ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. ఇది ప్రజా ప్రభుత్వమని గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి అటు అధికారులతో, ఇటు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సమీక్షించడం పూర్తిగా మర్చిపోయి సంక్షేమాన్ని సంక్షోభంగా మార్చివేసింది. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కాంగ్రెస్ ప్రభుత్వం రూ.33,127 కోట్లు కేటాయించింది. డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా రూ.23,303 కోట్లు మిగిలిపోయాయి. ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు రూ.17,056 కోట్లు కేటాయించగా, డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.6,766 కోట్లు ఖర్చుచేసింది. రూ.10,299 కోట్లు మిగిలిపోయాయి. ఆ మిగిలిన నిధుల సంగతిని మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో వెల్లడించలేదు. ఖర్చు చేయంగా మిగిలిన నిధుల సంగతేమిటని ఎస్సీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో రూ.40,232 కోట్లు కేటాయించినట్టు గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ అసలు కేటాయించిన నిధులు రూ.26,615 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై నిజాలు దాచి దళితులను మోసం చేసింది. 2024-25 బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి కేవలం 2 కోట్లు కేటాయించి, దళిత డిక్లరేషన్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం' ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తామన్న రూ.12 లక్షలు ఏ విధంగా ఇస్తారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పాలి. 2025-26 బడ్జెట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం ఊసే లేదు! 15 నెలల నుంచి కార్పొరేషన్‌లో ఎలాంటి నిధులు లేవు. రాష్ట్రంలో అన్ని విభాగాల నుంచి ఎన్ని నిధులు ఖర్చయ్యాయి. మరి ఎందుకు ఎస్సీల నిధులు మిగతా శాఖల నిధుల కంటే ఎందుకు తక్కువనో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పథకం ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నదో తెలుస్తుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 నెలల నుంచి పాలనలో మా ఎస్సీ వర్గాల ప్రజలు గుర్తుకురాలేదా? తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా రక్షణ కల్పించారు. ఏదైనా ఆర్థిక సంవత్సరంలో ఆ నిధులు పూర్తిగా ఖర్చుగాని పక్షంలో ఈ చట్టం ప్రకారం వాటిని తర్వాతి సంవత్సరానికి కచ్చితంగా బదలాయింపు చేసేలా నిబంధనలు తీసుకువచ్చారు. ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా సత్వర అభివృద్ధిని సాధించేందుకు తనదైనరీతిలో పాలన కొనసాగించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు భద్రత పొందడమే లక్ష్యంగా, గత చట్టానికి భిన్నంగా తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి (ప్రణాళిక, కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2017ను పకడ్బందీగా రూపకల్పన చేశారు. ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం రాష్ట్రం మొత్తం ప్రగతి పద్దు వ్యయంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు నిధులను కేటాయిస్తున్నది. నిధుల ఖర్చుకు గత చట్టంలో 10 ఏండ్ల కాల పరిమితి ఉండగా, తెలంగాణ చట్టంలో దానిని తొలగించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.1,08,754.54 కోట్లను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కేటాయించడం మరో విశేషం. అక్షరాలా లక్ష కోట్లు.. ఎస్సీల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది! చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని దళిత కుటుంబానికి రూ.10 లక్షల సహాయం నూరు శాతం గ్రాంట్‌గా అందించింది. దీనిని లబ్ధిదారులు తిరిగి చెల్లించనవసరం లేదు. ఈ గ్రాంట్ దళితులు తమకు నచ్చిన, ఇష్టం వచ్చిన ఉపాధిని ఎంచుకొని, ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రభుత్వం అండదండగా నిలిచింది. ఈ క్రమంలో వేలాది కుటుంబాలకు దళితబంధును మంజూరు చేసింది. మరో 1.30 లక్షల మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళితబంధును రూ.12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, గత బడ్జెట్‌లో కాని, ఈ బడ్జెట్‌లో కాని దళిత బంధుకు నిధులు కేటాయించకపోవటంతో దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దళిత బంధు పథకం కింద కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకూ 50 వేల మంది లబ్ధిదారులకు 5 వేల కోట్ల రూపాయలను అందించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి 17,700 కోట్లు కేటాయించింది. రెండవ విడత లక్షా 30 వేల మందికి దళిత బంధు పథకం అందించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం దళితబంధు పథకాన్ని అమలుచేసింది. ప్రభుత్వం ఇచ్చే లైసెన్సులలో దళితులకు 15 శాతం రిజర్వేషన్లు కూడా అమలుచేసింది. ఫర్టిలైజర్ షాపుల కేటాయింపులో, హాస్పిటల్ హాస్టల్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో, మెడికల్ షాపుల కేటాయింపుల్లో రిజర్వేషన్ అమలుచేసింది. రాష్ట్రంలో కేటాయించిన 2,616 వైన్ షాపుల్లో 261 షాపులు దళితులకు కేటాయించింది. కేసీఆర్ ప్రభుత్వం రూ. 147 కోట్లు ఖర్చు చేసి ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని' నెలకొల్పింది. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద రూ.20 లక్షల ఆర్థికసాయం అందించింది. దళితుల గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకూ విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసింది. షెడూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి ప్రత్యేక ప్రగతినిధి చట్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం అమలుపరిచింది. కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్ని వర్గాలు సుభిక్షంగా వర్ధిల్లాయి. కానీ, నేడు ఆ పరిస్థితి కనుమరుగైంది.



## చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు: కేంద్రం స్పష్టీకరణ

సరిహద్దుల్లో చైనా దుందుడుకు వ్యవహారశైలిపై భారత్ మరోసారి మండిపడింది. తమ భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేసింది. కాగా, సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చల దిశగా ప్రయత్నాలు జరుగుతుంటే.. చైనా మాత్రం కవ్వింపులకు పాల్పడుతోంది. లఢఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీల ను ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చైనా కౌంటీల నిర్మాణంపై కేంద్రానికి సమాచారం ఉందా..? అంటూ అడిగారు. ఈ ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడించారు. భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదన్నారు.

# అర్థ రహితం దోష భరితం




సోషల్ మీడియాలో పూటకో కొత్త రూపు సంతరించుకుంటున్నా, ఓటీటీ సంచనాలు సృష్టిస్తున్నా.. స్మార్ట్ దునియాలో ఇప్పటికైతే యూట్యూబ్‌దే హవా! గిగాబైట్ల కొద్దీ ఎంటర్‌టైన్మెంట్ పంచుతున్న యూట్యూబ్ అడ్డాగా బాగుపడ్డవాళ్లు ఎందరో! కానీ, ఇదే యూట్యూబ్ వేదికగా విశృంఖల, విపరీత పైత్యాన్ని ప్రదర్శిస్తున్నారు కొందరు. ఘనాపాఠిని ఇంటర్వ్యూ చేసినా, మేటి నటిని పలకరించినా, గాన కోకిలతో ముచ్చటించినా.. వాళ్లు చెప్పే సంగతుల్లోని అసలు విషయాన్ని పక్కదారి పట్టించే మాయదారి థంబ్‌నెయిల్స్ పెడుతూ పబ్బం గడుపుకొంటున్నారు. అదేమిటంటే.. నెగెటివ్ థంబ్ నెయిల్స్ పెడితే హిట్లు ఎక్కువగా వస్తాయని వ్యాఖ్యానిస్తున్నారు. దశాబ్దాలపాటు తెలుగువారిని అలరించిన ఓ ప్రముఖ గాయనిని మరో విశిష్ఠ యాంకర్ ఇంటర్వ్యూ చేసింది. అందులో చాలా విషయాలు చర్చకు వచ్చాయి. ఆ ఇంటర్వ్యూను ముక్కలు ముక్కలుగా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. ఒక్కోదానికీ ఒక్కో చెత్త థంబ్ నెయిల్ పెట్టారు. వీటిలో జాతిరత్నం 'అసహ్యమైన పాటలు పాడించేవాడు' అన్నది. తీరా వీడియోలోకి వెళ్తే అన్నీ మంచి విషయాలే! యాంకర్ అడిగే ప్రతి ప్రశ్నకూ.. ఆ గాయని హుందాగా, సహేతుకంగా సమాధానం చెప్పింది. 'పిల్లలకు పాడాను, అబ్బాయి గొంతులా పాడాను, కొన్నిసార్లు చాలా అసహ్యంగా పాడాల్సిన పాటలూ ఉంటాయి. ఇళయరాజాకు ఎన్ని రకరాల వెరైటీలు పాడాను నేను' అని చెప్పుకొచ్చింది. ఈ వీడియోకు 'అసహ్యమైన పాటలు పాడించేవాడు' అని థంబ్ నెయిల్ తగిలించి, ఇళయరాజా చిత్తరువును ఇన్‌సర్ట్ చేశారు. అక్కడ ఆమె అన్నదేంటి? వీళ్లు పెట్టిదేంటి? పాట ఉన్నంత కాలం చెరగని కీర్తి మూటగట్టుకున్న ఆ మహాగాయని ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందన్న ఇంగితం కూడా లేకుండా నీచమైన థంబ్‌నెయిల్ పెట్టి పైశాచిక ఆనందం పొందడం ఎందుకో అర్థం కాదు! మరో థంబ్‌నెయిల్ 'ఇళయరాజాకి నేను పాడాను అంటే వచ్చి గొడవ చేసేవారు' అని ఉంది. ఆ యూట్యూబర్ భావన 'పాడను' అంటే.. కానీ, తప్పును కూడా పద్ధతిగా చేయలేని దుస్థితిలో ఉండటం గర్హనీయం. ప్రముఖ గాయని ఇంటర్వ్యూలోనే ఇన్ని అర్థరహితాలు, దోషభరితాలు ఉంటే%ౌ% ఓ మోస్తరు కళాకారుల విషయంలో ఇంకెంతటి వైపరీత్యాలు ప్రదర్శిస్తున్నారో ఊహించుకోవచ్చు.

# కరెంట్ మీటర్



మనుషులను శుభ్రం చేసే వాషింగ్ మెషీన్ ఇటీవల వార్తల్లో నిలిచింది. దీనిని రూపొందించిన సంస్థ ఏది? ప్రపంచంలోనే అరుదుగా కనిపించే ఓ పక్షి.. మహబూబాబాద్ జిల్లాలోని భీమునిపాదం జలపాతం దగ్గర ఓ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ కెమెరాకు చిక్కింది. ఆ పక్షి పేరేంటి? శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో విహరించే 'షికారా' చెక్క పడవలను తమ యాప్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించిన సంస్థ ఏది? హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగమైన ఓ భవనం.. జాతీయ స్థాయి మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ విభాగంలో 'ట్రేడ్‌మార్క్' పొందనున్నది. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఈ ఘనత సాధించనున్న ఆ భవనం ఏది? రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్లినిక్‌ల పేరేంటి? సూర్యుడి వెలుపలి వలయమైన 'కరోనా'పై లోతైన పరిశోధనలు చేయడానికి ఐరోపా అంతరిక్ష సంస్థ ఇటీవల ఓ వినూత్న ప్రయోగం చేపట్టింది. ఆ ప్రయోగాన్ని ఏమని పిలుస్తున్నారు? సైబర్ నేరగాళ్లు తెరుస్తున్న 'మ్యూల్ అకౌంట్స్'ను ఏరివేయడమే లక్ష్యంగా ఆర్బీఐ ఆవిష్కరించిన ఏఐ మోడల్ ఏది? భోపాల్ నగరాన్ని మృత్యుదిబ్బగా మార్చిన 'గ్యాస్ దుర్ఘటన'కు ఇటీవలే 40 ఏళ్లు పూర్తయాయి. ఏ కర్మాగారం నుంచి గ్యాస్ లీకై.. వేల మంది మరణాలకు కారణమైంది? టీ20ల్లో 40 బంతుల్లోపు రెండు శతకాలు సాధించిన తొలి ఆటగాడిగా తాజాగా రికార్డు సృష్టించిన యువ క్రికెటర్ ఎవరు? భారత అమ్ముల పొదిలోకి ఓ సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆ అధునాతన సెల్ఫ్ డిస్ట్రాయ్ డ్రోన్ ఏది?

## బరువు తగ్గాలని అనుకుంటున్నారా

# అయితే ఈ తప్పులు అస్సలు చేయొద్దు



నేటితరం మహిళల్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య.. అధిక బరువు. దీనివెంటే.. కీళ్లనొప్పులు, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలూ పలకరిస్తాయి. కాబట్టి, ఎలాగైనా బరువు తగ్గాల్సిందేనని కంకణం కట్టుకుంటారు. ఇక యువతులైతే నాజూగ్గా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా.. 'బరువు'ను కంట్రోల్ చేసేందుకు 'స్ట్రిక్ట్ డైట్' పాటిస్తుంటారు. ప్రతిరోజూ రకరకాల వ్యాయామాలు చేస్తుంటారు. అయినా.. కొందరుమాత్రం బొద్దుగానే కనిపిస్తుంటారు. ఒళ్లు హూనమయ్యేలా వర్కవుట్స్ చేస్తున్నా.. నోరు కట్టేసుకుని హెల్తీ డైట్ పాటిస్తున్నా.. బరువెందుకు తగ్గడం లేదని బాధ పడుతుంటారు. అయితే, వారికి తెలియకుండానే చేసే కొన్ని తప్పులు.. బరువు తగ్గకుండా చేస్తాయని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. వాటిని గుర్తించి, పునరావృతం కాకుండా చూసుకుంటే.. 'బరువు'ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు. బరువు తగ్గేందుకు భారీ వ్యాయామాలు చేయవద్దనీ, అలా చేయడం వల్ల కండరాలు మరింత బలాన్ని పొందుతాయని చెబుతున్నారు. ఎక్కువ ఒత్తిడికి గురైనా బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇక రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం, అందులోనూ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కూడా బరువు పెరగడానికి కారణం అవుతాయి. ఇక మహిళల్లో అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వారి బరువును ప్రభావితం చేస్తాయని నిపుణుల మాట. ముఖ్యంగా.. ఆడవాళ్లలో హార్మోన్ల అసమతుల్యత వల్ల జీవక్రియలు నెమ్మదించి, బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యలు కూడా బరువును పెంచేవే! మెనోపాజ్ సమయంలోనూ కొందరు బరువు పెరుగుతుంటారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొనేవారు.. బరువును నియంత్రణలో ఉంచుకోవడం కొంచెం కష్టమే! నిద్రలేమి కూడా బరువు పెరగడానికి ఓ కారణం! రాత్రిపూట ఆరుగంటల కన్నా తక్కువ నిద్రపోయే వారి శరీరంలో.. కొవ్వు ఎక్కువగా పెరిగిపోతుందట. నిద్రలేమి వల్ల శరీరంలో కార్టిసోల్, ఇన్సులిన్ హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయనీ, ఇవి శరీర బరువు పెరిగేలా చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను ఫాలో అయితే.. బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

# భాష మీద చర్చ అవసరం



ఎవరు జర్నలిస్టులో తేల్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల సంఘాలను కోరారు. జర్నలిస్టుల సంఘాలకు ఈ బాధ్యత అప్పగిస్తున్నప్పుడు ఎవరు జర్నలిస్టులో తేల్చే బాధ్యత ఏ రాజకీయ పార్టీ జర్నలిస్టు సంఘానికి అప్పగిస్తున్నారో ఆయన స్పష్టత ఇస్తే బాగుండేది. మిత్రపక్ష జర్నలిస్టు సంఘానికా?సొంత పార్టీ సంఘానికా? బీజేపీ, బీఆర్ఎస్ సంఘానికా? ఏ పార్టీ సంఘానికి ఈ బాధ్యత అప్పగిస్తున్నారు.గతంలో సీపీఐ, సీపీఎం పార్టీలకే జర్నలిస్టుల సంఘాలుండేవి. ఇప్పుడు కాంగ్రెస్‌తో సహా ప్రతి రాజకీయ పక్షానికి సంఘాలున్నాయి. అయితే ఎవరు జర్నలిస్టో మీడియా యాక్ట్ స్పష్టంగా చెప్పింది. రేవంత్ రెడ్డి బాధ్యతలు అప్పగించే సంఘం మీడియా చట్టం కన్నా శక్తివంతమైనదా? ఈ అంశం హైడ్రా కూల్చివేతల నుంచి మొదలైంది. పైసా పైసా కూడబెట్టుకొని స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకుంటే కూల్చివేసినప్పుడు బాధితుల స్పం దన తీవ్రంగానే ఉంటుంది. బాధితులంటే తడి గుడ్డతో గొంతులు కోసే ముదుర్లు కాదు. మం చి చేస్తే కాళ్లమీద పడతారు. తమ గూడు కూల్చివేస్తే బూతులు తిడతారు. ఆ బూతులు సాధారణంగా ప్రధాన మీడియా చూపించదు. యూట్యూబ్‌కు అవే పెద్ద మసాలా? ఆ బూతులు చూపుతూ వ్యూవర్‌షిప్ పెంచుకుంటాయి.యూట్యూబ్ ఛానల్స్ అన్ని రాజకీయ పక్షాలకున్నాయి. ఇది మిగిలిన అందరికన్నా రేవంత్ రెడ్డికి బాగా తెలుసు. పీసీసీ అధ్యక్షుని గా ఉన్నప్పుడు యూట్యూబ్‌ల బృందాన్ని నిర్వహించారు. పోలీసులు ఆ కార్యాలయం మీద దాడి కూడా చేశారు. యూట్యూబ్‌ల ద్వారా కాంగ్రెస్‌లో సీనియర్‌ల మీద బురదజల్లుతున్నారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు కూడా చేశారు. సీఎం రేంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆయనను ప్రజలు బూతులు తిడుతున్నారు. యూట్యూబ్ ఛానల్స్ ఆ బూతులను యథాతథంగా ప్రసారం చేస్తున్నాయి. యూట్యూబ్స్‌లో యథాతథంగా ప్రసారం చేయడంపై సీఎం కోరుకుంటున్నట్టు చర్చ జరగడం మంచిదే. మంచి, చెడు, గౌరవ ప్రదమైన భాష గురించి తెలియని గ్రామీణుడు అలా మాట్లాడటాన్ని మనం తప్పుపడుతున్నాం, తప్పుబట్టాలి కూడా. అది ముమ్మాటికీ తప్పే. ఆ బాధితుడి మాటలను అంతగా వ్యతిరేకిస్తున్న మనం ముఖ్యమంత్రి వంటి అత్యున్నతమైన పదవిలో ఉండి ఉచ్చ నీచాలు మరిచి మాట్లాడుతున్న మాటల మీద మరి చర్చ అవసరం లేదా?కవితకు బెయిల్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్‌రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడటాన్ని చివరికి సుప్రీంకోర్టు కూడా సీరియస్‌గా తీసుకొని ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పారు. రేవంత్‌రెడ్డి మాటల మీద సుప్రీంకోర్టులో చర్చ జరిగితే బాగానే ఉండేది. రేవంత్‌రెడ్డి క్షమాపణతో ఆ అవకాశం లేకుండా పోయింది. ప్రకటనల కోసం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నా, సొంత, అధికార, పార్టీ యూ ట్యూబ్స్ టీమ్స్ ఉన్నా, మీడియా అండగా నిలిచినా వీటిని మించిన ప్రచారం బూతు మాటల యూట్యూబ్స్‌కు లభిస్తున్నది. దానితో రేవంత్ తీవ్ర అసహనానికి గురవుతున్నారు. బాధితుల బూతు లు, వాటిని యూట్యూబ్‌లో యథాతథంగా ప్రసారం చేయడం వ్యతిరేకించాల్సిందే. దీనిపై చర్యలు తీసుకోవాలిసిందే. మరి అంతకుమిం చి బూతులు మాట్లాడుతున్న రాజకీయ నాయకులపై ఏ చర్చ వద్దా? ఏ చర్య వద్దా?'నన్నేమైనా అనండి భరిస్తాను కానీ, తెలంగాణను అవమానిస్తే పాతి పెడతాను' అని సీఎంగా ఉన్నప్పుడు వరంగల్‌లో కేసీఆర్ అంటే జాతీయస్థాయిలో విమర్శలు చేశారు. ఇప్పుడు నిండు సభలో బట్టలూడదీసి కొడతాను, చెడ్డిలో తొండలు వదులుతానని మీడియాను సీఎం హెచ్చరిస్తున్నారు. బట్టలూడదీసి కొట్టే అధికారం సీఎంకు ఏ చట్టం ద్వారా సం క్రమించిందో చెప్తే తెలుసుకుందాం. టీడీపీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు, పీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు, ఇప్పుడు రేవంత్‌రెడ్డి బూతులు మానలేదు. సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్పి న తర్వాత మాట తీరు మారుతుందనుకుంటే మరింత అసహనం పెరిగిపోయింది. తనకు వ్యతిరేకంగా రాశారని గతం లో అనేకసార్లు మీడియాను మీరు డీఎన్ఏ పరీక్ష చేయించుకోండి అని రేవంత్‌రెడ్డి తిట్టా రు. తెల ంగాణను అవమానిస్తే పాతరేస్తా అన్న మాటల్లో తప్పు కనిపించినవారికి డీఎన్ఏ పరీ క్ష చేయించుకోండి అనే తిట్టు మాత్రం మురిసిపోయేట్టు చేసింది. ఎవరు జర్నలిస్టో చట్టం స్పష్టమైన నిర్వచనం చెప్పిన తర్వాత సంఘాలు అంతకుమించి నిర్వచనం ఇస్తాయా?ఎవరు జర్నలిస్టో తేల్చే అధికారం సంఘాలకు ఉంటుందా? ప్రభుత్వం ఇచ్చే సౌకర్యా లు, ప్రకటనలు, అక్రిడేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే వారిలో ఎవరికివ్వాలో, ఎవరికివ్వవద్దో తేల్చే అవకాశం సంఘాల చేతిలో ఉండవచ్చు. ప్రభుత్వ సౌకర్యాలు కోరుకోకుండా ఉండేవారిని ఏం చేయగలరు. మీడియానా? మీడియా కాదా? అని కాదు. ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడే యూట్యూబ్స్ మీద, నాయకుల మీద ఇప్పుడు ఉన్న చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. అయితే, మన వ్యవస్థల్లో పెద్దలకు ఒకవైపే కనిపిస్తుంది. అధికార పక్షం వైపు చూపు పని చేయదు.ప్రతిపక్ష నాయకుడు స్ట్రెచర్ మీదినుంచి మార్చురీకి వెళ్లాలా? సీఎం స్థాయి వాళ్లే ఇలాంటి అనాగరిక భాష మాట్లాడితే బాధితులు ఎలా మా ట్లాడుతారు. సంఘాలు రాజకీయ పార్టీల అనుబంధ విభాగాలు. ఇక మీడియా రాజకీయ అనుబంధం తర్వాత తన ప్రాధాన్యం కోల్పోయింది.రాహుల్ గాంధీని పప్పు అని ప్రచారం చేయడానికి బీజేపీలో ఒక పెద్ద వ్యవస్థనే ఉన్న ది. ఇన్ని వేల యూట్యూబ్స్ ఛానల్స్‌లో రాహుల్‌గాంధీని ట్రోల్ చేస్తుంటే ఎలా భరిస్తున్నారో అని సివిల్స్ కోచింగ్ ఇచ్చే వికాస్ దివ్యకృతి ఓ ఉపన్యాసంలో ఆశ్చర్యపోయారు. తాను యూట్యూబ్ గుంపు ద్వారా ప్రత్యర్థులను ట్రోల్‌చేసి, సీఎం అయ్యాక తనను ట్రోల్ చేస్తుంటే రేవంత్‌రెడ్డి తట్టుకోలేకపోతున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, బాధ్యత లేని యూట్యూబర్స్ భాషను మించి బూతులు తిడుతున్నారు. రాహుల్, రేవంత్ పరిణతికి మధ్య తేడా ఇది.2004లో బాబు ఓడిపోయాక, ఆయనను అవమానించవద్దని రాహుల్ బహిరంగంగా ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ గాయపడితే సీఎంగా రేవంత్ వెళ్లి పరామర్శించారు. కొంత ఆశ్చర్యం వేసిం ది. అయితే, రాహుల్ వెళ్లమంటే వెళ్లాను, లేకపోతే నేనెందుకు వెళ్తానని రేవంత్‌రెడ్డి స్వయం గా ప్రకటించిన తర్వాత ఓహో దీనివెనుక రాహుల్ ఉన్నారా అని అప్పుడు తెలిసింది. మాట్లాడేప్పుడు తాను సీఎంను అని రేవంత్ గుర్తుపెట్టుకుంటే మంచిది. ఆ భాష వల్ల సీఎంకు నష్టం లేకపోవచ్చు కానీ, తెలంగాణకు నష్టం.

# భోజనం చేసిన వెంటనే సోంపు తింటే ఇన్ని ప్రయోజనాలా తెలిస్తే వెంటనే మొదలు పెడతారు



భోజనం చేసిన అనంతరం చాలా మంది రకరకాల ఆహారాలను తింటుంటారు. లేదా జ్యూస్‌లు, ఇతర డ్రింక్స్‌ను సేవిస్తుంటారు. భోజనం చేశాక కొందరు టీ, కాఫీ తాగుతారు. అయితే వాస్తవానికి భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుండాలి. మన పెద్దలు భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలే వారు. అందుకనే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. కానీ మనం అలా చేయడం లేదు. దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. మనకు కలిగే అనారోగ్య సమస్యలను నయం చేయడంలో సోంపు గింజలు ఎంతగానో పనిచేస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను గుప్పెడు తీసుకుని నమిలితే ఎన్నో లాభాలను పొందవచ్చు.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

సోంపు గింజల్లో అనేక పోషకాలు ఉంటాయి. పోషకాలకు వీటిని గనిగా చెప్పవచ్చు. ఈ గింజల్లో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ గింజలను తింటే మనకు పోషణ లభిస్తుంది. ఈ పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ గింజల్లో అనెథోల్ ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, అసిడిటీ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### నోటి దుర్వాసన తగ్గుతుంది..

సోంపు గింజల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ గింజలను నోట్లో వేసుకుని నమిలితే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోరు శుభ్రమవుతుంది. నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. కనుకనే భోజనం చేసిన అనంతరం నోరు శుభ్రంగా ఉండేందుకు మన పెద్దలు అప్పట్లో సోంపు గింజలను నమిలే వారు. అలాగే ఈ గింజలను నమిలితే ఫైబర్, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండు కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్న వారు భోజనం చేసిన అనంతరం రోజూ సోంపును తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

### బీపీ కంట్రోల్ అవుతుంది..

సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఈ గింజల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. కాబట్టి భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే ఈ గింజల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారికి సోంపు గింజలు ఒక వరమనే చెప్పవచ్చు. వీటిని రోజూ తింటుంటే బీపీని కంట్రోల్ చేయవచ్చు. ఇలా భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నమలడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## వర్చువల్ భ్రాంతి

# వాస్తవానికి అశాంతి

లైక్‌లే నిజాలు అనుకుంటున్నారా? కామెంట్లే కొలమానాలుగా భావిస్తున్నారా? రోజుకో డీపీ మార్చుకుంటూ%ౌ% వర్చువల్ ఇమేజ్‌ను పెంచుకుంటూ పోతున్నారా? ఇలాంటి లక్షణాలు ఉన్నాయంటే.. మీరు బిల్డప్ బుల్లెమ్మలే! డిజిటల్ చట్రంలో ఇరుక్కుపోతే ఎప్పుడో ఫేక్ అయిపోతారు జాగ్రత్త!! ఈ తరం యువతీయువకుల్లో ఈ ఫేక్ ఐడెంటిటీ భావన వారికి తెలియకుండానే ముదిరిపోతున్నదట! లేనివి ఉన్నట్టుగా ఊహించుకుంటూ, తమ వాస్తవ పరిస్థితిని అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోతున్నారట. వర్చువల్ లైఫ్, రియల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయలేక మనోవ్యథకు గురవుతున్నారట!! శ్రావ్య కాస్త బొద్దుగా ఉంటుంది. ముద్దుగానే ఉంటుంది. కానీ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో మాత్రం స్లిమ్‌గా, హాట్‌గా కనిపించే పిక్‌లు పెడుతుంది. వాటికొచ్చే లైక్‌లు, కామెంట్లు చూసుకొని మురిసిపోతుంది. వర్చువల్ ఇమేజ్ కోసం సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, నిజమేంటో ఆమెకు తెలుసు. ఆ నిజం ఆమెను ఒత్తిడికి గురిచేస్తున్నది!! విశాల్ మధ్యతరగతి అబ్బాయి. ఒకరోజు ఫ్రెండ్ బైక్ మీద ట్కస్టైల్‌గా రేబాన్ కళ్లజోడు పెట్టుకుని తీసుకున్న సెల్ఫీ ప్రొఫైల్ పిక్‌గా పెట్టాడు. ఏఐ ఎడిటింగ్స్‌తో సాదాసీదా బాడీకి ఫిట్‌నెస్ కూడా అద్దాడు. హీరోలా కనిపించేసరికి విపరీతంగా లైక్‌లు వచ్చిపడ్డాయి. అమాంతంగా వచ్చిన స్టార్‌డమ్‌ను ఎంజాయ్ చేయాలనుకున్నాడు. ఫ్రెండ్స్‌తో షాపింగ్ మాల్స్ చుట్టేస్తూ, కారులో విహరిస్తూ.. దిగిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ పోయాడు. ఫాలోవర్లూ పెరిగారు. కానీ, అతను పెట్టుకున్న కళ్లజోడు, తిరుగుతున్న కారు.. ఇవేవీ తనవి కావు. కానీ, సోషల్ మీడియాలో చూసేవారంతా విశాల్ రేంజ్ వేరని ఫిక్సయ్యారు. అంతేకాదు, తనని కూడా అలా ఫిక్సయ్యేలా భ్రమ కల్పించారు. కానీ, విశాల్ మనసులో ఏదో ఒక మూల తెలియని అశాంతి. దీంతో తను ఇష్టంగా తొక్కే సైకిల్‌తో సెల్ఫీ తీసుకోలేని పరిస్థితికి వచ్చేశాడు. వర్చువల్ ప్రపంచంలో విహరిస్తున్న యువతీయువకులు కూడా అచ్చం శ్రావ్య, విశాల్ లాగానే ప్రవర్తిస్తున్నారు. ఫేక్ ఐడెంటిటీని మాస్క్‌లా తగిలించుకొని సోషల్ దునియాను దున్నేస్తున్నామని భావిస్తున్నారు. ముఖ్యంగా యువతులు ఈ డిజిటల్ అట్రాక్షన్స్‌కు ఎక్కువగా గురవుతున్నారని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. తమను తాము ఓ బ్రాండ్‌గా ప్రొజెక్ట్ చేసుకోవాలనే తపనే.. చాలామంది అమ్మాయిలను సోషల్ లైఫ్‌కు దగ్గర చేస్తున్నదని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవ ప్రపంచంలో ఒకలా, సోషల్ మీడియాలో మరొకలా వ్యవహరిస్తూ.. ఒక్కరిలోనే ఇద్దరు ఉంటున్నారు. మీలోనూ ఆ ఇద్దరు ఉన్నారా? సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలని చాలామంది ఆరాటం. బయట ఎలా ఉన్నా.. ఎఫ్‌బీ, ఇన్‌స్టాల్లో ఆదర్శభావాలను వల్లిస్తుంటారు. ఎక్కడో బ్రౌజింగ్‌లో కనిపించిన కొటేషన్లను స్టేటస్‌గా పెట్టేసి గొప్పగా ఫీలవుతారు. దాన్ని ఎంతమంది చూశారు, ఎవరెలా రెస్పాండ్ అయ్యారు అని తరచూ చెక్ చేసుకుంటూ ఉంటారు. నాలుగు లైక్‌లు రాగానే నెట్టింట్లో అందరూ తమనే ఫాలో అవుతున్నారని ఊహించుకుంటారు. కానీ నిజ జీవితానికి వచ్చేసరికి ఆ కొటేషన్‌లో చెప్పిన ఆదర్శభావాలు పాటిస్తున్నామా అన్న ప్రశ్న ఉదయించగానే మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. ఈ క్రమంలో డిజిటల్ ప్రపంచంలో సంపాదించుకున్న డమ్మీ ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటారు కానీ, తమ రియల్ లైఫ్‌ను అంగీకరించలేరు.

### పరిధి దాటొద్దు

వాస్తవ ప్రపంచంలో అయినా.. సోషల్ వరల్డ్ లో అయినా.. స్థిమితంగా ఉండటం అవసరం. పదే పదే డీపీ మార్చేయడం, అదేపనిగా స్టేటస్ చెక్ చేయడం.. లాంటి వైఖరులు సోషల్‌లైఫ్‌లో మీరు స్థిరంగా లేరన్న దానికి సంకేతంగా భావించాలి. ఎవరిదో బెంజి కారు పార్క్ చేసి ఉంటే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు కొందరు. దానికొచ్చే లైక్‌లు, కామెంట్లతో ఎంజాయ్ చేస్తారు. ఈ ఆర్భాటం మీ జీవితాన్ని అగాథంలోకి నెట్టే ప్రమాదం ఉంది. లేనిది ఉన్నట్టుగా చూపించాలనుకోవడం ప్రమాదకరం. వర్చువల్ లైఫ్‌ను ఆస్వాదించడం మొదలైతే.. వాస్తవ జీవితంలోకి రావడానికి ధైర్యం సరిపోదు. ఎందుకంటే.. రకరకాల ఫిల్టర్లు, కెమెరా ఆప్షన్లు వాడి మీ అసలు ముఖాన్ని చెరిపేశారు. మీ ఫాలోవర్లు మీ వాస్తవ రూపం చూడాలనుకుంటే మీరెలా స్పందిస్తారు? ఆ పరిస్థితే వస్తే ఫేస్ చేయగలరా? ఆ ఒత్తిడిని తట్టుకోగలరా? మీరో బ్రాండ్ అవ్వడం అంటే.. మీదైన ప్రత్యేకతను చాటుకోవాలి. అంతేకానీ, అరువు తెచ్చుకున్న అందాలను అద్దుకొని మురిసిపోవడం కాదు! మీకున్న టాలెంట్‌తో సోషల్ వేదికల్లో పరిచయమవ్వండి. నిజాయతీగా ప్రయత్నిస్తే ఎప్పటికైనా మీరు ఆశించిన సెలబ్రిటీ హోదా దక్కుతుంది. మరో మాట పనివేళల్లో, ఆఫీస్ కంప్యూటర్స్‌లో సోషల్ మీడియా సర్వీసులను యాక్సెస్ చేయొద్దు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లే పరమావధిగా ఏది పడితే అది షేర్ చేయొద్దు. ఓ పరిధి మేరకే విషయాలను పంచుకోవాలన్న విషయాన్ని గ్రహించాలి. వర్చువల్‌లో ధరించిన ఫేక్ ముసుగు.. రియల్ వరల్డ్‌లో మీ ఇమేజ్‌ని అమాంతం నేలకు దించేస్తుందని మర్చిపోవద్దు.

### ఎడిటింగ్ మాయ కొంత

సోషల్ మీడియా మయసభను మించిన మాయా ప్రపంచం! కృత్రిమ మేధకు దత్త సంతతిలా పుట్టుకొచ్చిన ఎడిటింగ్ ఫీచర్లు అస్త్రాలుగా చాలామంది రకరకాల గిమ్మిక్కులు చేస్తున్నారు. ఫేక్ పోస్టింగులు పెడుతున్నారు. లావుగా ఉన్నవాళ్లు మెరుపుతీగలా కనిపించేలా మాయ చేస్తున్నారు. బానపొట్టతో ఉన్న పురుషుడి ఫొటో ఏఐ సాయంతో సిక్స్‌ప్యాక్‌లోకి మారిపోతున్నది. వీటిని ఫాలో అయ్యేవారు ఆ క్షణం మురిసిపోయి లైక్ కొట్టి ఊరుకుంటారు. అక్కడితో వాళ్ల పాత్ర ముగిసిపోతుంది. ఆ లైక్‌ల ప్రభావంతో ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు కొందరు. అయితే ఈ ఫేక్ ఎన్నోరోజులు నిలబడదు. సోషల్ మీడియా అకౌంట్‌లో ఉన్న మీరు.. అసలైన మీరు కాదని ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ, ఏదో ఒకరోజు.. 'అది నేను కాదు!' అన్న నిజాన్ని మీరు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు మనసు, మెదడూ రెండూ ప్రశ్నిస్తాయి. మీరు 'ఒక్కరా? ఇద్దరా?', 'నీ నిజ స్వరూపం ఏది?' అని. అప్పటికైనా వాస్తవం గుర్తించగలిగితే ఫర్వాలేదు. ఇంకా భ్రమల్లోనే ఉంటామంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే!



## శాంతించిన బంగారం..
## హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే..?



బంగారం ధరలు శాంతిస్తున్నాయి. ఇటీవల రికార్డుస్థాయికి చేరిన ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా మంగళవారం సైతం ధర స్వల్పంగా తగ్గింది. ఆభరణాల వ్యాపారులు, రిటైలర్ల నుంచి డిమాండ్ తగ్గడంతో ధర రూ.100 తగ్గింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం 99.9 శాతం ప్యూరిటీ గోల్డ్ ధర రూ.100 తగ్గి తులానికి రూ.90,450కి చేరింది. ఇక 99.5 శాతం ప్యూరిటీ గోల్డ్ వరుసగా నాలుగో సెషన్‌లో తగ్గింది. రూ.100 తగ్గడంతో తులం ధర రూ.90వేలకు దిగివచ్చింది. ఇక వెండి ధర సైతం రూ.500 తగ్గి కిలో రూ.లక్షకు చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ మాట్లాడుతూ.. యూఎస్ డాలర్ ట్రెజరీ దిగుబడల కారణంగా బంగారం ధరలు పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ బంగారం ఔన్సుకు 12.56 డాలర్లు పెరిగి.. 3,023.60కి చేరుకుంది. కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనాత్ చైన్వాలా మాట్లాడుతూ.. వాణిజ్య యుద్ధం భయాలు తగ్గడంతో బంగారం ధర ఔన్స్‌కు 3,020 డాలర్లకు చేరుకుందన్నారు. అయితే, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం తగ్గుదల పరిమితం కావొచ్చని పేర్కొన్నారు. ఇక హైదరాబాద్ బంగారం ధరల విషయానికి వస్తే.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.300 తగ్గి తులానికి రూ.81,850 పలుకుతున్నది. ఇక 24 క్యారెట్ల ధర రూ.330 తగ్గి.. తులం రూ.89,290కి చేరింది. ఇక కిలో వెండి రూ.1.10లక్షలు పలుకుతున్నది. పొరుగు రాష్ట్రమైన ఏపీలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## మీరు ఇంకా మీ పాన్-ఆధార్‌ను లింక్ చేయలేదా..?
## ఏప్రిల్ 1 నుండి ఇవి అందవు..!




డివిడెండ్‌లు అనేది ఒక కార్పొరేషన్ తన వాటాదారులకు చేసే చెల్లింపులు, సాధారణంగా కంపెనీ లాభాల నుండి తీసుకోబడుతుంది. ఈ చెల్లింపులు కంపెనీ ఆదాయాలలో కొంత భాగాన్ని దాని పెట్టుబడిదారులకు వారి యాజమాన్యానికి బహుమతిగా పంపిణీ చేస్తాయి. అయితే ఏప్రిల్ 1 నుంచి నిబంధనలలో మార్పులు జరగనున్నాయి.. ఇప్పుడు 2025-26 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ప్రారంభమవుతుంది. అనేక నియమాలు కూడా మారబోతున్నాయి. ఇది కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేస్తుంది. మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపే మార్పులు ఏవో తెలుసుకుందాం.

డివిడెండ్ రాదు: మీరు ఇంకా మీ పాన్, ఆధార్‌ను లింక్ చేయకపోతే ఏప్రిల్ 1, 2025 నుండి మీకు డివిడెండ్‌లు రావడం ఆగిపోతుంది. దీని తర్వాత డివిడెండ్‌లు, మూలధన లాభాల నుండి టీడీఎస్ తగ్గింపు కూడా పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు, ఫారం 26%ూూ% లో మీకు ఎటువంటి క్రెడిట్ లభించదు.

**డివిడెండ్ అంటే ఏమిటి?**

డివిడెండ్ అంటే ఒక కంపెనీ తన పెట్టుబడిదారులకు చెల్లించే చెల్లింపు. మీరు వారికి చెల్లించే కంపెనీలో స్టాక్ కలిగి ఉంటే మీరు డివిడెండ్ పొందవచ్చు. డివిడెండ్‌లు తరచుగా త్రైమాసికానికి చెల్లిస్తుంటాయి.

మ్యూచువల్ ఫండ్స్, డీమ్యాట్ ఖాతాలు: మ్యూచువల్ ఫండ్స్, డీమ్యాట్ ఖాతాల నియమాలు చాలా కఠినంగా మారుతున్నాయి. బ్యాంకింగ్ కాని ఆర్థిక సంస్థల కోసం సెబీ రూపొందించిన కొత్త నియమాలు అమలు కానున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం.. అందరు వినియోగదారులు వారి కేవైసీని, నామినీ సృష్టించిన అన్ని వివరాలను తిరిగి ధృవీకరించవలసి ఉంటుంది. మీరు ఇలా చేయకపోతే, మీ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

యూపీఐ పనిచేయదు: దేశంలో పెరుగుతున్న ఆర్థిక మోసాలను తగ్గించడానికి, %చీూజ×% ఏప్రిల్ 1, 2025 నుండి యూపీఐ నియమాలలో పెద్ద మార్పు చేయబోతోంది. మీరు యూపీఐ ఉపయోగిస్తున్న బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన మొబైల్ నంబర్ చాలా కాలం పాటు నిష్క్రియంగా ఉంటే, అటువంటి %ఖూ× ×ణ% ఏప్రిల్ 1 నుండి మూసివేయనుంది.

పన్ను విధానంలో కూడా మార్పులు: మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుని, ఇప్పుడు పాత పన్ను విధానానికి తిరిగి వెళ్లాలనుకుంటే, మీరు ఈ మార్పులను కూడా చేయవచ్చు. మీరు పన్ను దాఖలు చేసే సమయంలో పాత పన్ను విధానాన్ని ప్రకటించకపోతే వ్యవస్థ స్వయంచాలకంగా మిమ్మల్ని కొత్త పన్ను విధానంలో ఉంచుతుంది.

## ఆర్థిక బిల్లు 2025కు లోక్‌సభ ఆమోదం..
## డిజిటల్ పన్ను రద్దు: నిర్మలా సీతారామన్




2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో, కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పథకాలకు రూ.5,41,850.21 కోట్లు కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.4,15,356.25 కోట్లుగా ఉంది. ఇది కాకుండా, ఈ ఆర్థిక సంవత్సరం 2026లో ఆర్థిక లోటు 4.4 శాతంగా ఉంటుందని అంచనా వేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 4.4 శాతంగా ఉంది. సవరించిన ఆర్థిక బిల్లు 2025ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 35 ప్రభుత్వ సవరణల తర్వాత మంగళవారం(మార్చి 25) లోక్‌సభ ఆర్థిక బిల్లు 2025ను ఆమోదించింది. ఈ సవరణలలో 35 సవరణలు ఉన్నాయి. వీటిలో ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్ను, గూగుల్ పన్నులను నుంచి ఊరట కలగనుంది. దీంతో లోక్‌సభలో ఈ బిల్లు ప్రక్రియ పూర్తయింది. ఈ బిల్లు పన్ను చెల్లింపుదారులకు అపూర్వమైన పన్ను ఉపశమనాన్ని అందిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా అభివర్ణించారు. ఈ బిల్లు మధ్యతరగతి, వ్యాపారాలకు ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. దీని తరువాత, సవరించిన ఆర్థిక బిల్లు 2025 ను రాజ్యసభ కూడా ఆమోదించినట్లయితే, ఈ బిల్లు పూర్తవుతుంది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో మొత్తం వ్యయం రూ.50.65 లక్షల కోట్లను ప్రతిపాదించారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 7.4 శాతం ఎక్కువ. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం(మార్చి 24) లోక్‌సభలో ముఖ్యమైన పన్ను సంస్కరణల గురించి సూచనప్రాయంగా తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితిని తొలగించడానికి, ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ రుసుమును రద్దు చేస్తామని ఆమె అన్నారు. దీంతో రూ. లక్ష కోట్ల ఆదాయ నష్టం ఉన్నప్పటికీ, 2025-26లో వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లలో 13.14% వృద్ధి అంచనా వాస్తవికమైనదేనని అన్నారు. ఆన్‌లైన్ ప్రకటనలకు 6 శాతం ఈక్వలైజేషన్ ఫీజును రద్దు చేయనున్నట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో, కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పథకాలకు రూ.5,41,850.21 కోట్లు కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.4,15,356.25 కోట్లుగా ఉంది. కొన్ని కారణాల వల్ల, 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో వ్యయం పెరిగింది. ఇది కాకుండా, ఈ ఆర్థిక సంవత్సరం 2026లో ఆర్థిక లోటు 4.4 శాతంగా ఉంటుందని అంచనా వేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 4.4 శాతంగా ఉంది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తి రూ. 3,56,97,923 కోట్లు, ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ. కస్టమ్స్ సుంకంలో హేతుబద్ధమైన మార్పులు దేశంలో తయారీని పెంచుతాయని, ఎగుమతులను పెంచుతాయని, ద్రవ్యోల్బణం నుండి సామాన్యులకు ఉపశమనం కలిగిస్తాయని సీతారామన్ అన్నారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లును తదుపరి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చిస్తామని ఆమె అన్నారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 పై చర్చకు సమాధానమిస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని సీతారామన్ అన్నారు.

# మోడీ సర్కార్ కీలక నిర్ణయం.. వారికి మరింత ఉపశమనం..!


















ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 15వ తేదీ వరకు డిజిటల్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వం రూ.3,343 కోట్లు ఆర్జించింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం గూగుల్, ఫేస్‌బుక్ కంపెనీల నుండి పన్నును తొలగించడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది.. ఆర్థిక బిల్లు-2025కు 59 సవరణల కింద ఏప్రిల్ 1 నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై డిజిటల్ పన్నును రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం సోమవారం ప్రతిపాదించింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగుతోంది. ఈ చర్య గూగుల్, ఎక్స్, మెటా వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఏప్రిల్ నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై విధించే 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిని గూగుల్ టాక్స్ అని కూడా అంటారు. ఈ నిర్ణయం గూగుల్, మెటా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో వ్యాపార ప్రకటనలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు, ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంబంధిత సుంకాలను విధించే ముందు ఈ చర్య తీసుకుంది. భారతదేశం వాణిజ్య వైఖరిలో వశ్యతను చూపించే ప్రయత్నంగా ఈ చర్య తీసుకున్నామని, అమెరికా వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నామని నిపుణులు అంటున్నారు. ఆర్థిక బిల్లు-2025కు 59 సవరణల కింద ఏప్రిల్ 1 నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై డిజిటల్ పన్నును రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం సోమవారం ప్రతిపాదించింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగుతోంది. ఈ చర్య గూగుల్, ఎక్స్, మెటా వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఏప్రిల్ నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై విధించే 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిని గూగుల్ టాక్స్ అని కూడా అంటారు. ఈ నిర్ణయం గూగుల్, మెటా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో వ్యాపార ప్రకటనలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు, ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంబంధిత సుంకాలను విధించే ముందు ఈ చర్య తీసుకుంది. భారతదేశం వాణిజ్య వైఖరిలో వశ్యతను చూపించే ప్రయత్నంగా ఈ చర్య తీసుకున్నామని, అమెరికా వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నామని నిపుణులు అంటున్నారు.

1 / 6

అమెరికన్ టెక్ కంపెనీలపై ఏదైనా దేశం డిజిటల్ పన్ను విధిస్తే, ఏప్రిల్ 2 నుండి వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థిక బిల్లుకు 59 సవరణలను ప్రవేశపెట్టారు. ఈ నిబంధన ఆ సవరణలలో చేర్చారు. 2016 ఆర్థిక చట్టంలో విదేశీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలపై ఈ లెవీ విధించింది. 2020లో ఈ లెవీ పరిధిని విస్తరించారు. దీనిని అన్ని ఇ-కామర్స్ కంపెనీలకు 2% రేటుతో వర్తింపజేశారు. ఆర్థిక బిల్లు-2025 కు సవరణలను ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం గత సంవత్సరం ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం ఈక్వలైజేషన్ ఫీజును తొలగించింది. కానీ ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం విధిస్తూనే ఉంది. అమెరికన్ టెక్ కంపెనీలపై ఏదైనా దేశం డిజిటల్ పన్ను విధిస్తే, ఏప్రిల్ 2 నుండి వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థిక బిల్లుకు 59 సవరణలను ప్రవేశపెట్టారు. ఈ నిబంధన ఆ సవరణలలో చేర్చారు. 2016 ఆర్థిక చట్టంలో విదేశీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలపై ఈ లెవీ విధించింది. 2020లో ఈ లెవీ పరిధిని విస్తరించారు. దీనిని అన్ని ఇ-కామర్స్ కంపెనీలకు 2% రేటుతో వర్తింపజేశారు. ఆర్థిక బిల్లు-2025 కు సవరణలను ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం గత సంవత్సరం ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం ఈక్వలైజేషన్ ఫీజును తొలగించింది. కానీ ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం విధిస్తూనే ఉంది.

2 / 6

గూగుల్, ఫేస్‌బుక్‌లపై పన్ను ఎందుకు తొలగిస్తున్నారు? : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉద్రిక్తతను తగ్గించడానికి భారతదేశం టెక్ కంపెనీలపై పన్నులను తగ్గించబోతోందని భావిస్తున్నారు. అమెరికన్ టెక్ కంపెనీలపై డిజిటల్ పన్నులు విధించే దేశాలపై ఏప్రిల్ 2 నుండి ప్రతీకార సుంకాలను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ప్రకటన తర్వాత, ప్రభుత్వం పన్నును తొలగించడానికి సన్నాహాలు చేస్తోంది.

గూగుల్, ఫేస్‌బుక్‌లపై పన్ను ఎందుకు తొలగిస్తున్నారు? : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉద్రిక్తతను తగ్గించడానికి భారతదేశం టెక్ కంపెనీలపై పన్నులను తగ్గించబోతోందని భావిస్తున్నారు. అమెరికన్ టెక్ కంపెనీలపై డిజిటల్ పన్నులు విధించే దేశాలపై ఏప్రిల్ 2 నుండి ప్రతీకార సుంకాలను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ప్రకటన తర్వాత, ప్రభుత్వం పన్నును తొలగించడానికి సన్నాహాలు చేస్తోంది.

3 / 6

చాలా దేశాలు ఇలాంటి పన్నులు విధిస్తున్నాయి: అమెరికన్ టెక్ కంపెనీలపై పన్నులు విధించిన దేశం భారతదేశం ఒక్కటే కాదు. భారతదేశంతో పాటు, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అమెరికన్ టెక్ కంపెనీల నుండి వార్షికంగా %వి%500 మిలియన్ల పన్ను వసూలు చేస్తాయి. వైట్ హౌస్ నివేదిక ప్రకారం, పన్నుల కారణంగా అమెరికన్ టెక్ కంపెనీలు ప్రతి సంవత్సరం %వి%2 బిలియన్లకు పైగా నష్టపోతున్నాయి.

చాలా దేశాలు ఇలాంటి పన్నులు విధిస్తున్నాయి: అమెరికన్ టెక్ కంపెనీలపై పన్నులు విధించిన దేశం భారతదేశం ఒక్కటే కాదు. భారతదేశంతో పాటు, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అమెరికన్ టెక్ కంపెనీల నుండి వార్షికంగా %వి%500 మిలియన్ల పన్ను వసూలు చేస్తాయి. వైట్ హౌస్ నివేదిక ప్రకారం, పన్నుల కారణంగా అమెరికన్ టెక్ కంపెనీలు ప్రతి సంవత్సరం %వి%2 బిలియన్లకు పైగా నష్టపోతున్నాయి.

4 / 6

భారతదేశం ఇప్పటికే 2 శాతం పన్నును తొలగించింది: గత ఏడాది ఆగస్టు 1న డిజిటల్ కంపెనీలు, ఆన్‌లైన్ విద్యా రంగం, సాఫ్ట్‌వేర్ సేవలపై విధించిన 2 శాతం ఈక్వలైజేషన్ లెవీని భారతదేశం రద్దు చేసింది. 2020 సంవత్సరంలో భారతదేశం రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న అన్ని ఇ-కామర్స్ కంపెనీలపై 2 శాతం సుంకం విధించింది. భారతదేశంలో శాశ్వత భౌతిక ఉనికి లేని కంపెనీలపై ఈ పన్ను విధించింది. అంటే, విదేశాల నుండి భారతదేశంలో పనిచేసే కంపెనీలపై పన్ను విధించింది.

భారతదేశం ఇప్పటికే 2 శాతం పన్నును తొలగించింది: గత ఏడాది ఆగస్టు 1న డిజిటల్ కంపెనీలు, ఆన్‌లైన్ విద్యా రంగం, సాఫ్ట్‌వేర్ సేవలపై విధించిన 2 శాతం ఈక్వలైజేషన్ లెవీని భారతదేశం రద్దు చేసింది. 2020 సంవత్సరంలో భారతదేశం రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న అన్ని ఇ-కామర్స్ కంపెనీలపై 2 శాతం సుంకం విధించింది. భారతదేశంలో శాశ్వత భౌతిక ఉనికి లేని కంపెనీలపై ఈ పన్ను విధించింది. అంటే, విదేశాల నుండి భారతదేశంలో పనిచేసే కంపెనీలపై పన్ను విధించింది.

5 / 6

పన్ను తొలగించడం వల్ల భారత్ నష్టమెంత? :ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 15 వరకు డిజిటల్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వం రూ.3,343 కోట్లు ఆర్జించింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం గూగుల్, ఫేస్‌బుక్ కంపెనీల నుండి పన్నును తొలగించడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది.

పన్ను తొలగించడం వల్ల భారత్ నష్టమెంత? :ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 15 వరకు డిజిటల్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వం రూ.3,343 కోట్లు ఆర్జించింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం గూగుల్, ఫేస్‌బుక్ కంపెనీల నుండి పన్నును తొలగించడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది.

# ప్రపంచంలో ఆయుర్వేదం, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటులో పతంజలి కీలక పాత్ర ఏంటి?




బాబా రాందేవ్ కు యోగా గురువుగా ఒక ప్రధాన గుర్తింపు ఉంది. పతంజలి పేరుకు సంబంధం ఉండటంతో ప్రజలు వెంటనే యోగా, ఆయుర్వేదాన్ని స్వీకరించారు. యోగా వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే బాబా రామ్‌దేవ్ పతంజలితో ఆయుర్వేద ప్రయోజనాలను దానికి జోడించారు. అందువల్ల యోగా. 'శ్రీ రామచరితమానస్' రాయడం ద్వారా ప్రతి ఇంటిలోని సామాన్య ప్రజలకు శ్రీరాముని ఆదర్శాలను, ఆయన కథను వ్యాప్తి చేయడానికి మహాకవి తులసీదాస్ శతాబ్దాల క్రితం ఎంతో కృషి చేశారు. 21వ శతాబ్దంలో బాబా రాందేవ్, ఆయన పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదం, ఆరోగ్య సంరక్షణ ఆలోచనలను సామాన్య ప్రజలలో చేర్చడంలో ఎంతో కృషి చేస్తున్నారు. నేడు భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక దేశాలలో యోగా, ఆయుర్వేదానికి మరో పేరు 'బాబా రామ్‌దేవ్', 'పతంజలి ఆయుర్వేదం'. 2006 సంవత్సరంలో బాబా రామ్‌దేవ్ ఆచార్య బాలకృష్ణతో కలిసి పతంజలి సంస్థను ప్రారంభించినప్పుడు భారతదేశంలో 800 బిలియన్ల రూపాయల విలువైన భారీ పరిశ్రమను నిర్మిస్తానని ఊహించి ఉండరు.

జీవన విధానాన్ని మార్చిన పతంజలి: పతంజలి ఆయుర్వేద ప్రారంభమైనప్పుడు కంపెనీ 'దివ్య ఫార్మసీ' కింద ప్రధానంగా ఆయుర్వేద మందులను ప్రారంభించింది. దీని తరువాత పతంజలి బ్రాండ్ కింద కంపెనీ దంత్ కాంతి నుండి షాంపూ, సబ్బు వరకు రోజువారీ వినియోగ ఉత్పత్తులను ప్రారంభించింది. ఇందులో దంత్ కాంతి కంపెనీ ప్రధాన ఉత్పత్తిగా గుర్తించింది. భారతీయ మార్కెట్లో లభించే చాలా టూత్‌పేస్టుల అమ్మకాలు కూడా తగ్గడం ప్రారంభించాయి. చాలా కంపెనీలు తమ ప్రసిద్ధ బ్రాండ్ల 'ఆయుర్వేద వెర్షన్‌లను' విడుదల చేయడం ద్వారా మార్కెట్లో కొత్త ఉత్పత్తులను ప్రారంభించాయి. ఈ విధంగా పతంజలి ఉత్పత్తులు ప్రజల జీవితాల్లో ఆయుర్వేదాన్ని చేర్చడంలో సహాయపడ్డాయి. వారి జీవన విధానాన్ని మార్చాయి.

ఆయుర్వేద సూత్రాలను చేరవేయడంలో కీలక పాత్ర: వంటగదిలో ఉండే సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, ఇతర వస్తువుల ఆరోగ్య ప్రయోజనాల గురించి భారతీయులలో ఇప్పటికే ఒక సాధారణ జ్ఞానం ఉంది. పతంజలి ఆయుర్వేద సూత్రాలను ప్రజలలో వ్యాప్తి చేశారు బాబా రాందేవ్. తన కంపెనీ ఉత్పత్తులు స్వచ్ఛమైన పద్ధతిలో ఉత్పత్తి అవుతున్నాయని ప్రజలకు హామీ ఇచ్చారు. బాబా రాందేవ్ కూడా వీడియో ద్వారా ప్రజలను కంపెనీ ఫ్యాక్టరీకి తీసుకెళ్లారు. అక్కడ జరుగుతున్న ఉత్పత్తుల గురించి వివరించారు.

పతంజలి షాపుల్లో ఆయుర్వేద వైద్యులు: ఇది మాత్రమే కాదు, పతంజలి అనేక మార్కెటింగ్ ప్రమాణాలను కూడా పాటించింది. పతంజలి ఉత్పత్తులను సాధారణ ఉత్పత్తుల మాదిరిగా మాల్స్ లేదా కిరాణా దుకాణాలకు డెలివరీ చేయడానికి బదులుగా, కంపెనీ ప్రారంభంలో 'ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్' ప్రారంభించింది. అదే సమయంలో అనేక పెద్ద దుకాణాలు ఆయుర్వేద వైద్యులను నియమించాయి. వారు ప్రజలను ఉచితంగా పరీక్షించి ఆయుర్వేద చికిత్సను అందించేవారు. వారి చికిత్స కోసం పతంజలి ఉత్పత్తులను అందిస్తారు. దీని వల్ల ప్రజల్లో పతంజలి ఉత్పత్తులపై నమ్మకం ఏర్పడింది.

**ప్రజలు యోగా, ఆయుర్వేదాన్ని ఎందుకు సులభంగా స్వీకరించారు?**

బాబా రాందేవ్ కు యోగా గురువుగా ఒక ప్రధాన గుర్తింపు ఉంది. పతంజలి పేరుకు సంబంధం ఉండటంతో ప్రజలు వెంటనే యోగా, ఆయుర్వేదాన్ని స్వీకరించారు. యోగా వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే బాబా రామ్‌దేవ్ పతంజలితో ఆయుర్వేద ప్రయోజనాలను దానికి జోడించారు. అందువల్ల యోగా, ఆయుర్వేదం ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రజల మనస్సులలో ఒక సానుకూల చిత్రం ఏర్పడింది. వారు దానిని వారి వ్యక్తిగత జీవితాలలో స్వీకరించడం ప్రారంభించారు. ఇంతలో ప్రపంచవ్యాప్తంగా యోగా, ఆయుర్వేద ప్రాముఖ్యత పెరగడం ప్రారంభమైంది. జూన్ 21వ తేదీని 'అంతర్జాతీయ యోగా దినోత్సవం'గా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. భారతదేశం, విదేశాలలో యోగా సంబంధిత కార్యక్రమాలు జరగడం ప్రారంభించాయి. ఇది ప్రజలలో యోగా, ఆయుర్వేదం పట్ల ధోరణిని సృష్టించింది.

**పతంజలి ఆధునిక ఉత్పత్తులు:**

పతంజలి ప్రజలలో ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న ఆయుర్వేద ఉత్పత్తులను ప్రారంభించింది. ఆమ్లా మరియు గిలోయ్ జ్యూస్ లాగే, రెడీ-2-డ్రింక్ రూపంలో ప్రవేశపెట్టబడింది. దీని కారణంగా, పతంజలి ఉత్పత్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండటంతో ప్రజల్లో ఆయుర్వేద ఉత్పత్తులను కొనాలనే ఉత్సాహం పెరిగింది. ఆ కంపెనీ అశ్వగంధ నుండి త్రిఫల వరకు పౌడర్ ఉత్పత్తులను, అలాగే ఆధునిక రూపంలో టాబ్లెట్లను కూడా విడుదల చేసింది. దీని కారణంగా చాలా మంది పతంజలి మందులను సైతం వాడటం ప్రారంభించారు. అందువల్ల పతంజలి ప్రజల జీవనశైలిలో ఒక భాగమైంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332